# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 59 | సంపుటి : 3 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | మే | గురువారం | 29-5 -2025 | వెల : .రూ. 5.00




## విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న

# బీఆర్ఎస్

### ఉద్యోగాలు ఇవ్వకుండా నిరుద్యోగులకు మోసం

- కేసీఆర్ కుటుంబంలో మాత్రం అందరికీ ఉద్యోగాలు
- కాంగ్రెస్ వచ్చాక 15 నెలల్లో 55 వేల ఉద్యోగాల భర్తీ
- బీఆర్ఎస్ నేతలు కనిపిస్తే ఎక్కడికక్కడ నిలదీయండి
- చదువుతోనే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని హితవు
- ఎస్సీ గురుకుల టాపర్లకు బహుమతులు అందించిన రేవంత్


**హైదరాబాద్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో ఆడుకుందని, ఉద్యోగాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. తమ ఇంట్లో ఉద్యోగాలు వస్తే చాలనే ధోరణిలో నిరుద్యోగులను మోసం చేసిందని -మిగతా 2 లో



## కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ

- కాళేశ్వరంపై లోతుగా చర్చించిన నేతలు
- కమిషన్ ముందుకు హాజరయ్యేలా కేసీఆర్ సన్నద్ధం


**గజ్వేల్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కాళేశ్వరం కమిషన్ నోటీసులు అందిన నేపథ్యంలో ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్‌లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు మూడున్నర గంటలగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై విచారణ జరుపుతున్న కమిషన్ ఇచ్చిన నివేదిక, అందించిన నోటీసులపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 5న కమిషన్ -మిగతా 2 లో



## రైతులకు కేంద్రం శుభవార్త

- వరి తదితర పంటలకు మద్దతు ధరల పెంపు
- వరిపై 69 రూపాయలు పెంచుతు నిర్ణయం


**న్యూఢిల్లీ, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. రైతులకు శుభవార్త చెప్పింది. వరి మద్దతు ధర పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఖరీఫ్ సీజన్‌కు వరి మద్దతు ధరను 69 రూపాయలకు పెంచింది. తాజా పెంపుతో క్వింటా వరి మద్దతు ధర 2,369 రూపాయలకు చేరింది. కేంద్రం మద్దతు ధర కోసం 2.70 లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది. అంతేకాదు.. రైతులకు వడ్డీ రాయితీ కింద 15,642 కోట్ల రూపాయలు కేటాయించింది. పెట్టుబడిపై రైతులకు 50 శాతం లాభం ఉండేలా నిర్ణయం తీసుకుంది.ఖరీఫ్ సీజన్‌లో వరి సహా 14 పంటలకు మద్దతు ధర పెంపునకు ఆమోదం తెలిపింది. -మిగతా 2 లో



## పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

- హర్యానాలో రాత్రికి బ్లాక్ అవుట్
- ప్రజలను అప్రమత్తం చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ,మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** సరిహద్దు రాష్ట్రాల్లో మరోమారు గురువారం మాక్ డ్రిల్స్ నిర్వహించ బోతున్నారు. పాక్‌తో యుద్ధం ఆగినా.. రెండు దేశాల మధ్య పరిస్థితులు మాత్రం నివురుగప్పిన నిప్పులాగే ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే మాక్ డ్రిల్స్ మళ్లీ మొదలవ్వనున్నాయి. గురువారం పాకిస్తాన్ సరిహద్దు ప్రాంతాల్లో ఉన్న నాలుగు రాష్ట్రాల్లో మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. గుజరాత్, -మిగతా 2 లో



## హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్

### సిఫార్సు చేసిన సుప్రీం కొలీజియం

**హైదరాబాద్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** తెలంగాణ హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్ (ఏకే సింగ్) పేరును కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేస్తున్నారు. ఇక ప్రస్తుత తెలంగాణ హైకోర్టు తాత్కాలిక చీఫ్ జస్టిస్‌గా ఉన్న సుజయ్ పాల్‌ను కలకత్తా హైకోర్టుకు బదిలీ చేస్తూ కొలిజియం సిఫార్సు చేసింది. అపరేష్ కుమార్ సింగ్ 1965, జూలై 7న జన్మించారు. ఢిల్లీ విశ్వవిద్యాలయం నుంచి ఎల్‌ఎల్‌బీ పట్టా పొందారు. -మిగతా 2 లో



### మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై

## మండిపడ్డ కేటీఆర్

- అది ఎన్‌డిఎ నివేదిక అంటూ విమర్శలు
- కేసీఆర్‌కు పేరు రావడం ఇష్టం లేకే కుట్రలు
- ఎక్స్ వేదికగా కేటీఆర్ ఆరోపణలు

**హైదరాబాద్,మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ఏ (నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ-) ఇచ్చిన నివేదికను ఎన్‌డిఎ వేదిక అనడంలో ఎలాంటి తప్పు లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎద్దేవా చేశారు. నాణ్యత లేనిది కాళేశ్వరం, మేడిగడ్డలో కాదని.. కాంగ్రెస్, బీజేపీలు చేస్తున్న రాజకీయాల్లోనే అని విమర్శించారు. ఎన్ని కుట్రలు సృష్టించినా.. ఎప్పటికీ వాస్తవమే నిలుస్తుందన్నారు. అశాస్త్రీయ ఆరోపణలను ఎల్ అండ్ టీ ఖండించడం -మిగతా 2 లో

## జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

### లబ్ధిదారులకు మంజూరు లేఖలు అందించాలి



- జాబితా మేరకు కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి
- వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డిప్యూటి సీఎం భట్టి ఆదేశం

**హైదరాబాద్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2వ తేదీన అన్ని జిల్లాలలో రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు సాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఆయా జిల్లా ఇన్చార్జి మంత్రులకు లబ్ధిదారుల జాబితాను సమర్పించి వారి అనుమతితో జిల్లా కలెక్టర్లు -మిగతా 2 లో

## మళ్లీ కరోనా కలకలం..

- చండీగఢ్‌లో వైరస్‌తో ఒకరు మృతి..!



**న్యూఢిల్లీ,** కరోనా మహమ్మారి మళ్లీ కలకలం సృష్టిస్తున్నది. గత కొద్ది నెలలుగా స్తబ్దుగా ఉన్న వైరస్ మళ్లీ రూపం మార్చుకొని విరుచుకుపడుతున్నది. గత కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా పలు నగరాల్లో కేసులు నమోదయ్యాయి. తాజాగా చండీగఢ్‌లో కరోనా వైరస్‌తో ఓ వ్యక్తి మృతి చెందాడు. చండీగఢ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ -మిగతా 2 లో



### రాజ్యసభకు

## కమల్ హాసన్..

### సపోర్టు ఇవ్వనున్న డీఎంకే

**చెన్నై, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఫిల్మ్ స్టార్ కమల్ హాసన్ .. రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వనున్నారు. పార్లమెంట్ పెద్దల సభపై ఆయన కన్నేసినట్లు తెలుస్తోంది. ద్రావిడ మున్నేత కజగం(డీఎంకే) సపోర్టుతో హీరో కమల్.. రాజ్యసభలోకి ప్రవేశించే అవకాశాలు ఉన్నాయి. కమల్‌హాసన్‌ను ఎగువ సభకు పంపాలన్న అంశంపై మక్కల్ నీది మాయిమ్ పార్టీ తీర్మానం చేసినట్లు తెలుస్తోంది. మరో వైపు ఇటీవల -మిగతా 2 లో

### పార్టీలో నిజమైన

## కార్యకర్తలే సుప్రీం

### కార్యకర్తలే అధినేతలుగా మహానాడు

- కోవర్టు రాజకీయాలు సహించేది లేదు
- వైఎస్ వివేకా హత్యలో నన్నే మోసం చేయాలని చూశారు
- మహానాడు రెండోరోజు ప్రసంగంలో చంద్రబాబు

**కడప, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కార్యకర్తలే నా హై కమాండ్.. వారే సుప్రీం అని టీడీపీ అధినేత, ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అన్నారు. పార్టీలో వారికే పెద్దపీట అన్నారు. టీడీపీ మహానాడులో రెండో రోజు ఆయన మాట్లాడుతూ.. మళ్లీ జన్మ ఉంటే తెలుగు గడ్డపై పుడతా అన్నారు.. కార్యకర్త నా హై కామాండ్.. కార్యకర్తే నా -మిగతా 2 లో





# విద్యార్థుల జీవితాలతో ఆడుకున్న బీఆర్ఎస్

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. తమ ప్రభుత్వం హయాంలో మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. గతంలో కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయని ఆయన వ్యంగ్యంగా అన్నారు. తెలంగాణ వస్తే.. ఉద్యోగాలు వస్తాయని భావించిన యువత ఆశలపై నీళ్లు చల్లారు. మాజీ సీఎం తన ఇంట్లో ఉద్యోగాలు ఇచ్చుకున్నారు గానీ, రాష్ట్రంలోని పేదలకు మాత్రం ఉద్యోగాలు ఇవ్వలేదు. తన ఇంట్లో వాళ్లు ఒక చోట ఓడిపోతే మరోచోట పదవులు ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చుకున్నారు. ఈ ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల్లోనే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసింది. ఇంకా ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత సంఖ్య లక్షల్లో ఉంది. బుధవారం హైదరాబాద్‌లోని బాబూ జగజ్జీవన్‌రామ్ భవన్‌లో ఎస్సీ గురుకులాల్లో టెన్త్, ఇంటర్ చదివి.. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా బహుమతుల ప్రదానం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత పదేళ్లలో ఉద్యోగాల భర్తీకి ఎందుకు నోటిఫికేషన్లు ఇవ్వలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఆయన నిలదీశారు. పీజీలు చేసిన విద్యార్థులు ఎంతో విలువైన కాలాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. చదువుకున్న పిల్లలకు తాము ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. ఒక్క ఏడాదిలోనే 59 వేలకుపైగా ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని గుర్తు చేశారు. గత 15 ఏళ్లుగా గ్రూప్-1 పరీక్షలు నిర్వహించలేదన్నారు. తమ హయాంలో 563 గ్రూప్-1 పోస్టులు భర్తీ చేస్తున్నామని వివరించారు. గ్రూప్-1లో 89శాతం పోస్టులు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు దక్కాయని సీఎం రేవంత్ రెడ్డి సోదాహరణగా వివరించారు. ఈ రోజు అంటే బుధవారం తెలంగాణ వైతాళికుడు సురవరం ప్రతాపరెడ్డి జయంతి అని గుర్తు చేశారు. వారి స్ఫూర్తిని కొనసాగించేం దుకు తెలుగు యూనివర్సిటీకి వారి పేరు పెట్టుకున్నామన్నారు. కోటిలోని మహిళా యూనివర్సిటీకి వీరనారి చాకలి ఐలమ్మ పేరు పెట్టుకున్నామని తెలిపారు. ప్రజల కోసం పాటుపడిన వారే చరిత్రలో నిలిచిపోతారని ఆయన స్పష్టం చేశారు. జవహర్ లాల్ నెహ్రూ, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ పార్టీ కొనసాగిస్తోందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. కులం వల్ల ఎవరికీ గుర్తింపు రాలేదు... మంచి చదువుతోనే అందరికీ గుర్తింపు వచ్చిందని చెప్పారు. ఆత్మనూన్యత భావాన్ని వీడాలంటూ దళితులు, గిరిజనులు, బలహీనవర్గాలకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపు నిచ్చారు. వారిలోని ఆత్మనూన్యత భావాన్ని తొలగించేందుకే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు బర్రెలు, గొర్రెలు, చేపలు వంటి స్కీములు తెచ్చారని గుర్తు చేశారు. కానీ మీకు చదువు చెప్పి రాజ్యాధికారంలో భాగస్వాములను చేస్తామని ఎందుకు చెప్పలేదంటూ బీఆర్ఎస్ నేతలను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి నిలదీశారు. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా పదేళ్లు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడింది వాస్తవం కాదా? అని ఆ పార్టీ నేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. కానీ మేం మొదటి ఏడాదిలోనే 59 వేల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశామని స్పష్టం చేశారు. మొదటి ఏడాదిలోనే ఇన్ని ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. అంతేకాదు గ్రూప్ 1 పరీక్షలు నిర్వహించి ఫలితాలు సైతం విడుదల చేశామన్నారు. కానీ నోటికాడి కూడును కింద పడేసినట్లు-.. రాజకీయ కుట్రతో నియామక పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని గత ప్రభుత్వ పెద్దలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో గ్రూప్ 1 పరీక్షలు కూడా నిర్వహించని పార్టీలు కోర్టులో కేసులు వేసి అడ్డుకుంటున్నారన్నారు. అందుకే ఇది సామాజిక సమస్యగా మారుతోందని పేర్కొన్నారు. వాళ్లింట్లో ఎన్నికల్లో ఓడిపోతే ఆరు నెలలు తిరగకుండానే ఇంకో ఉద్యోగం ఇచ్చుకున్నారని బీఆర్ఎస్ నేతలపై సీఎం రేవంత్‌రెడ్డి నిప్పులు చెరిగారు. కానీ మీకుమాత్రం ఉద్యోగాలు రాకుండా అడ్డుకుంటున్నారని అన్నారు. అలాంటి వారు మీకు ఎదురైతే ప్రశ్నించండంటూ యువతకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. మొదటి పాతికేళ్ల వయసు వరకు బాగా చదువుకుంటేనే మీరు మీ జీవితంలో రాణిస్తారన్నారు. తప్పుదారి పడితే కన్న తల్లిదండ్రులు తలదించుకునే పరిస్థితి ఉంటుందని విద్యార్థులకు ఆయన కీలక సూచన చేశారు. అలాంటి పరిస్థితులు ఎప్పుడూ తెచ్చుకోవద్దంటూ విద్యార్థులకు హితవు పలికారు. కష్టపడండి.. సెల్ఫ్ కాన్ఫిడెన్స్‌తో రాణించి తల్లిదండ్రులకే కాదు.. రాష్ట్రానికి గర్వకారణంగా నిలవాలని విద్యార్థులకు సూచించారు. వందేళ్ల ఉస్మానియా చరిత్రలో తొలిసారిగా దళితుడిని వైస్ చాన్సలర్‌గా నియమించిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. విద్యా కమిషన్ చైర్మన్‌గా ఆకునూరి మురళిని నియమించామని గుర్తు చేశారు. అలాగే అసెంబ్లీ స్పీకర్‌గా గడ్డం ప్రసాద్ కుమార్‌ను ప్రజా ప్రభుత్వంలో ఎంపిక చేసుకున్నామని వివరించారు. వీరందరికీ కేవలం కులం ప్రాతిపదికన గుర్తింపు రాలేదు.. చదువుకున్నారు కాబట్టే వారికి ఈ గుర్తింపు వచ్చిందని విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. దేశ భవిష్యత్ తరగతి గదుల్లోనే ఉందన్నారు. అన్ని రంగాల్లో మీరు రాణించాలని మనస్ఫూర్తిగా తాను కోరుకుంటు-న్నానని తెలిపారు. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాలని ఈ సందర్భంగా విద్యార్థులకు సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రకారం రిజర్వేషన్లు అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. చాలా మంది మహనీయులకు గుర్తింపు తెచ్చింది కులం కాదు.. చదువు మాత్రమే. ఉన్నత శిఖరాలకు ఎదగాలంటే చదువుతోనే సాధ్యమవుతుంది. సమాజంలో రుగ్మతలు, అసమానతలు తొలగించాల్సిన అవసరం ఉంది. యంగ్ ఇండియా నా బ్రాండ్.. నా బ్రాండ్ అంబాసిడర్లు మీరే అని పేర్కొన్నారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు విద్యార్థులు ఏర్పాటు చేసిన చిత్రప్రదర్శనను సిఎ ఆసక్తిగా తిలకించారు.

# పార్టీలో నిజమైన కార్యకర్తలే సుప్రీం

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీం అని స్పష్టం చేశారు.. తొలిసారిగా 65 మంది యువతకు సీట్లు ఇచ్చాం... ఎమ్మెల్యేలు, ఎంపీలు గెలిచారని గుర్తుచేశారు.. లోకేష్ 6 శాసనాలు ప్రవేశ పెట్టారు.. ఆయనకు ఉన్న నాలెడ్జితో మంచి ఆలోచనలు చేస్తున్నారు.. టీడీపీ కొత్తతరహా పరిపాలనకు శ్రీకారం చుట్టింది.. ఎప్పటికప్పుడు ప్రజాభిప్రాయం తీసుకుంటున్నాం అన్నారు.. కార్యకర్తలే అధినేతలుగా మహానాడు నిర్వహిస్తున్నాం.. కొన్ని నియోజకవర్గాల్లో ఓడినా మెజార్టీ వచ్చిందని వెల్లడించారు.. ఇక, గుండె పోటుతో వివేకానంద రెడ్డి మృతి చెందారు... ఆ నాడు నేనుకూడా నమ్మాను.. గొడ్డలితో నరకడం వల్ల మెదడు కూడా బయటకు వచ్చినా దాచారు అంటూ వైఎస్ వివేకా హత్య కేసుపై చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు.. ఆ రోజు సాయంత్రానికి అనేక మలుపులు తిప్పింది ఎవరో మీకు తెలుసు... మరుసటి రోజు నారాసుర రక్త చరిత్ర అని రాశారని ఫైర్ అయ్యారు. వివేకా హత్య కేసు విషయంలో నాలాంటి నాయకుణ్నే మోసం చేయగలిగారు. గుండెపోటుతో వివేకా చనిపోయారని ప్రచారం చేశారు.. అందరిలా నేనూ నమ్మాను. సాయంత్రానికి గొడ్డలిపోటు- విషయం బయటకి వచ్చింది. నాపై నెపం వేసేందుకు దుష్ప్రచారాలు చేశారని చంద్రబాబు మండిపడ్డారు. అయితే, మన దగ్గర ఉండే కొందరు కోవర్టు రాజకీయాలు చేస్తున్నారు.. తప్పులు చేసే ఎవరిని ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.. నేరస్తులు ఖబడ్దార్.. నా వద్ద మీ ఆగడాలు సాగవు.. కోవర్టులతో రాజకీయాలు చేస్తే ఉరుకోను అని వార్నింగ్ ఇచ్చారు.. కోవర్టుల పట్ల జాగ్రత్తగా ఉండాలని పార్టీ నేతలకు సూచించారు సీఎం చంద్రబాబు.. పార్టీలోకి వలస పక్షులు వస్తాయ్.. పోతాయ్.. నిజమైన కార్యకర్త శాశ్వతంగా ఉంటాడని తెదేపా చంద్రబాబు అన్నారు. నేరస్థులు చేసే కనికట్టు- మాయపై అందరూ అప్రమత్తంగా ఉండాలి. కోవర్టులను పార్టీలోకి పంపాలనుకుంటే మీ ఆటలు సాగవు. సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై దుష్ప్రచారాలు చేస్తే సహించం. ఆడబిడ్డలపై అసభ్యంగా ప్రవర్తించే వారికి అదే చివరి రోజు అవుతుందని చంద్రబాబు అన్నారు.

## మేడిగడ్డపై ఎన్డీఎస్ఏ నివేదికపై మండిపడ్డ కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

సంతోషమన్నారు. కాళేశ్వరం ప్రపంచంలోని అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ అని, కేసీఆర్ దూరదృష్టి గల నాయకుడు అని కేటీఆర్ చెప్పుకొచ్చారు. మేడిగడ్డ బ్యారేజీపై ఎన్డీఎస్ ఇచ్చిన నివేదిక అంతా బూటకమని ఇప్పటిదాకా బీఆర్ఎస్ చెబుతున్న మాటే అక్షరాలా నిజమని తేలిపోయింది. కనీస పరీక్షలు నిర్వహించకుండా ఎన్డీఎస్ఏ తుది రిపోర్టు ఎలా ఇస్తుందని ప్రపంచ ప్రఖ్యాత నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీ- సూటిగా ప్రశ్నించడంతో ఈ నివేదిక తప్పులతడక అని రుజువైపోయింది. క్షేత్రస్థాయిలో కనీస పరీక్షలు చేయకుండానే ఎన్డీఎస్ ఇచ్చిన నివేదికను ఎల్ అండ్ టీ- పూర్తిగా తిరస్కరించడం రాష్ట్రంలోని కాంగ్రెస్ సర్కారుకు, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి పూర్తిగా చెంపపెట్టు- లాంటిదే. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ గంటల వ్యవధిలో ఇచ్చిన ప్రాథమిక నివేదికను మొదలుకుని, ఏడాదిన్నర దాకా సాగదీసి ఇటీ-వల ఇచ్చిన తుది నివేదిక వరకూ రెండింటిలోనూ అడుగడుగునా వ్యత్యాసాలు, పొంతనలేని అంశాలుండటం రిపోర్టు డొల్లతనాన్ని బయటపెట్టింది. ఇలాంటి పనికిరాని రిపోర్టును పట్టు-కుని ఎన్డీఎస్ఏ నివేదికనే తమకు ప్రామాణికమని ముఖ్యమంత్రి రేవంత్, రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం వారి అసమర్థతకు, చేతకానితనానికి, దివాలాకోరు విధానాలకు నిదర్శనం. కేసీఆర్‌కు పేరొస్తుందనే రాజకీయ కక్షతో ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన కాళేశ్వరంను పక్కనపెట్టి సీఎం రేవంత్ క్షమించరాని పాపం చేశారని ఎక్స్‌లో కేటీఆర్ పేర్కొన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి నిర్వాకం వల్ల ఏడాదిన్నరగా రాష్ట్రంలోని లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండగొట్టి, 500 మందికి పైగా అన్నదాతలు ఆత్మహత్యలకు కారణమయ్యారు. నాడు అసెంబ్లీ ఎన్నికల వేళ బీఆర్ఎస్పై బురదజల్లేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్-బీజేపీ.. ఇటీవల బీఆర్ఎస్ రజతోత్సవ సభను దెబ్బతీయాలన్న కుతంత్రాలతోనే తుది నివేదిక పేరిట నయా డ్రామాకు తెరతీశారు. ప్రాజెక్టు ప్రణాళికల నుంచి నిర్మాణ నాణ్యత వరకూ అడుగడుగునా ఎక్కడా రాజీ పడకుండా కట్టిన ప్రాజెక్టుపై బురదజల్లడం మాని, ఇకనైనా ఎల్ అండ్ టీ- అభ్యంతరాలకు ప్రభుత్వం, ఎన్డీఎస్ఏ సమాధానం చెప్పాలి. ఎన్డీఎస్ఏ వాదనలన్నీ తప్పుల తడక అని తేలిపోయిన నేపథ్యంలో దీన్ని కుంటిసాకుగా చూపి దాటవేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి. ఇకనైనా పోలవరం తరహాలో పునరుద్ధరణ చర్యలు చేపట్టి తెలంగాణ రైతుల సాగునీటి కష్టాలను తీర్చాలి.

# మళ్లీ కరోనా కలకలం..

(మొదటి పేజీ తరువాయి)

ఆసుపత్రిలోని సెక్టార్-32లో బుధవారం 40 సంవత్సరాల వ్యక్తి కొవిడ్ బారినపడి చనిపోయాడని ఓ అధికారి తెలిపారు. జీఎంసీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ జీపీ థామి ధ్రువీకరించారు. రోగిని లూథియానా నుంచి రిఫర్ చేశారని.. రెండురోజుల కిందట శ్వాసకోశ సమస్యలతో ఆసుపత్రిలో చేరాడని.. మంగళవారం పరీక్షలు చేయగా కొవిడ్ పాజిటివ్‌గా తేలిందన్నారు. బుధవారం సదరు వ్యక్తి ప్రాణాలు కోల్పోయినట్లు పేర్కొన్నారు. కొవిడ్ నేపథ్యంలో ప్రత్యేకంగా ఐసోలేషన్ వార్డును ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సదరు రోగి మంగళవారం ఆసుపత్రిలో చేరాడని.. అతనికి కొవిడ్ సోకినట్లుగా నిర్ధారణ అయ్యిందని.. బుధవారం తెల్లవారు జామున పరిస్థితి విషమించి ఉదయం 4 గంటలకు మరణించినట్లు పేర్కొన్నారు. మృతుడి స్వస్థలం యూపీలోని ఫిరోజాబాద్ అని పేర్కొన్నారు. కొంతకాలంగా శ్వాసకోశ సమస్య, జ్వరంతో బాధపడుతున్నాడని పేర్కొన్నారు. కొవిడ్‌తో మరికొందరు ఇక్కడికి వస్తారని అనుమానం వ్యక్తం చేశారు. అయితే, సదరు వ్యక్తికి సోకిన వేరియంట్ గుర్తించి ఇంకా ఏమీ తెలియలేదని సూపరింటెండెంట్ పేర్కొన్నారు. ఇదిలా ఉండగా.. భారత్‌లో సోమవారం వెయ్యికిపైగా యాక్టివ్ కొవిడ్ కేసులు ఉన్నట్లుగా కేంద్ర రోగ్యమంత్రిత్వ శాఖ పేర్కొంది. అత్యధికంగా యాక్టివ్ కేసులు కేరళలో 430 ఉండగా.. మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్నాటకలో అత్యధికంగా ఉన్నాయి.ద

## రాజ్యసభకు కమల్ హాసన్..

(మొదటి పేజీ తరువాయి)

కమల్ చేసిన ఓ కామెంట్ వివాదాస్పదమైన విషయం తెలిసిందే. డీఎంకే తమ పార్టీకి చెందిన ఇద్దరు అభ్యర్థల పేర్లను ప్రకటించింది. అడ్వకేట్ విల్సన్, ఎస్ఆర్ శివలింగం.. డీఎంకే అభ్యర్థులుగా రాజ్యసభలో పోటీ చేయనున్నారు. ఒప్పందం ప్రకారం మరో సీటును కమల్ పార్టీకి డీఎంకే ఇచ్చేసింది.తమిళం నుంచి కన్నడ భాష పుట్టిందంటూ నటుడు కమల్‌హాసన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. తాను నటించిన థగ్‌లైఫ్ సినిమా ఆడియో విడుదల సందర్భంగా చెన్నైలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. 'నా జీవితం, నా కుటుంబం తమిళ భాష' అని పేర్కొన్నారు. 'నటుడు శివరాజ్‌కుమార్ మరో రాష్ట్రంలో నివసిస్తున్న నా కుటుంబ సభ్యుడు. అందుకే ఆయన ఈ రోజు ఇక్కడ ఉన్నారు. అందుకే నా ప్రసంగం మొదలుపెట్టేటప్పుడు.. నా జీవితం, నా కుటుంబం తమిళ భాష అని చెప్పా. మీ భాష (కన్నడ) తమిళ నుంచే పుట్టింది. ఆ విధంగా మీరు భాగస్వామి అయ్యారు' అని శివరాజ్‌కుమార్‌ను ఉద్దేశించి అన్నారు. అయితే తమిళం నుంచి కన్నడ పుట్టిందన్న కమల్ వ్యాఖ్యలపై కన్నడ సంఘాలు భగ్గుమన్నాయి.

## పాక్ సరిహద్దు రాష్ట్రాల్లో నేడు మాక్ డ్రిల్స్

(మొదటి పేజీ తరువాయి)

రాజస్థాన్, పంజాబ్, జమ్మూకాశ్మీర్‌లలో అధికారులు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహించనున్నారు. హర్యానా ప్రభుత్వం కూడా రాష్ట్ర వ్యాప్తంగా ' ఆపరేషన్ షీల్డ్' పేరిట మాక్ డ్రిల్స్ నిర్వహించనుంది. గురువారం సాయంత్రం 5 గంటల నుంచి మాక్ డ్రిల్ మొదలవుతుంది. మొత్తం 22 జిల్లాల్లో అధికారులు మాక్ డ్రిల్స్ నిర్వహించ నున్నారు. ఎమర్జెన్సీ పరిస్థితులకు సిద్ధంగా ఉండటం కోసం ఈ మాక్ డ్రిల్స్ జరగనున్నాయి. హర్యానాలోని కీలక ప్రాంతాల్లో రాత్రి 8 గంటల సమయంలో 15 నిమిషాల పాటు- బ్లాక్ అవుట్ ఉండనుంది. విద్యుత్ సరఫరా పూర్తి స్థాయిలో నిలిచిపోనుంది. అయితే, హాస్పిటల్స్, ఫైర్ స్టేషన్స్, పోలీస్ స్టేషన్స్‌కు ఇందులో మినహాయింపు ఉంది.పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత ఉగ్రవాదులకు, వారికి సాయం చేస్తున్న పాకిస్తాన్‌కు సరైన విధంగా బుద్ధి చెప్పడానికి భారత ప్రభుత్వం సిద్ధమైంది. భారత ప్రజలకు యుద్ధం జరగొచ్చంటూ హింట్ ఇచ్చేసింది. ఈ నేపథ్యంలోనే దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహించింది. ఆ తర్వాత ఆపరేషన్ సిందూర్ పేరుతో ఉగ్రవాదుల ఏరివేత మొదలెట్టింది. మే 7వ తేదీన పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపై ఎయిర్‌ఫోర్స్ దాడులు చేసింది. దాదాపు 100 మందికిపైగా ఉగ్రవాదులు చనిపోయారు. ఉగ్రవాదుల్ని చంపటంతో పాకిస్తాన్ తట్టు-కోలేకపోయింది. యుద్ధానికి కాలు దువ్వింది. 3 రోజుల పాటు- యుద్ధం జరిగింది. రెండు దేశాల మధ్య జరిగిన ఈ యుద్ధంలో పాక్ దారుణంగా దెబ్బతింది. చివరకు కాళ్ల బేరానికి వచ్చింది.

## రైతులకు కేంద్రం శుభవార్త

(మొదటి పేజీ తరువాయి)

2025-26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి క్వింటాల్ వరిపై రూ.69 పెంచడంతో కనీస మద్దతు ధర రూ.2369కి చేరింది. కేంద్ర క్యాబినెట్ నిర్ణయాలను కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. గత 10-11 ఏళ్లలో ఖరీఫ్ పంటలకు ఎంఎస్‌పీ భారీగా పెంచినట్లు- ఆయన తెలిపారు. ఇందులో భాగంగానే ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ కోసం ఎంఎస్‌పీ పెంపును కేంద్ర క్యాబినెట్ ఆమోదించిందన్నారు. ఆయా పంటలకు ఎంఎస్‌పీ కోసం రూ.2.7లక్షల కోట్లు-కేటాయిస్తున్నట్లు- తెలిపారు. రైతులకు వడ్డీ రాయితీ కింద రూ.15,642 కోట్లతో పాటు- అన్నదాతల పెట్టుబడిపై 50శాతం మార్జిన్ ఉండేలా ఈ నిర్ణయం తీసుకున్నట్లు- మంత్రి పేర్కొన్నారు. మరోవైపు, ఏపీలోని బద్వేల్- నెల్లూరు నాలుగు వరుసల రహదారి అభివృద్ధికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,653 కోట్లతో 108.134 కి.మీల పొడవున ఈ రహదారిని అభివృద్ధి చేయనుంది. బద్వేల్‌లోని గోపవరం నుంచి నెల్లూరు జిల్లాలోని గురివిందపూడి వరకు నిర్మాణం చేపట్టే ఈ కారిడార్‌తో కృష్ణపట్నం పోర్టుకు ప్రయాణ దూరం దాదాపు 33.9 కిలోమీటర్లు తగ్గనుంది. అలాగే, ఈ కారిడార్ నిర్మాణంతో భారీగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని కేంద్రం తెలిపింది. వరి సహా మొత్తం 14 ఖరీఫ్ పంటలకు క్వింటాల్‌పై కనీస మద్దతు ధర కేంద్రం పెంచింది. వీటిలో వరి సాధారణ, గ్రేడ్- ఏలకు రూ.69 పెంచగా.. జొన్నలు రూ. 328; సజ్జలు రూ.150; రాగులు రూ.596; మొక్కజొన్న రూ.175; కందిపప్పు రూ.450; పెసర రూ.86; మినుములు రూ.400; వేరుశెనగ రూ.480; పొద్దుతిరుగుడు రూ.441; సోయాబీన్ రూ.436; కుసుమలు రూ.579; వలిశలు (గడ్డినువ్వులు) రూ.820; పత్తి రూ.589 చొప్పున కనీస మద్దతు ధర ను పెంచారు.

## కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

ముందు విచారణకు హాజరు కానున్నట్లు ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేసీఆర్, ముందు జాగ్రత్తగా కమిషన్ వద్ద ఉత్పన్నమయ్యే ప్రశ్నలు, వాటికి ఇవ్వాల్సిన సమాధానాలపై హరీష్‌రావుతో సమాలోచనలు జరిపినట్లు- సమాచారం. విజిలెన్స్ నివేదికలో పేర్కొన్న అంశాలు, ఎక్కడా లోపాలు జరిగాయన్న విషయాలపై పూర్తిగా ఆరా తీసినట్లు-, ఇది కాకుండా, నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఏం సూచించింది? బ్యారేజీ కుంగడపై సాంకేతిక కారణాలు ఏమిటన్న దానిపై పూర్తి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కమిషన్ ఎదుట హాజరైన కొంతమంది రిటైర్డ్ ఇంజనీర్లతో కేసీఆర్ ఫోన్ ద్వారా మాట్లాడినట్లు-, కమిషన్ అడిగిన ప్రశ్నలు ఏమిటి? ఇంజనీర్లు ఇచ్చిన సమాధానాలు ఎలా ఉన్నాయన్న విషయాలపై కూడా ఆయన చర్చించినట్లు సమాచారం. మొత్తంగా సమాధానాలు సిద్ధం చేసుకుని కమిషన్ ముందుకు హాజరయ్యేలా కెసిఆర్ సన్నద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది.

## హైకోర్టు కొత్త చీఫ్ జస్టిస్‌గా అపరేష్ కుమార్ సింగ్

(మొదటి పేజీ తరువాయి)

1990 నుంచి 2000 వరకు పాట్నా హైకోర్టులో న్యాయవాదిగా పనిచేశారు. ఆ తరవాత 2001లో జార్ఖండ్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. 2012, జనవరి 24న జార్ఖండ్ హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2021 ఏప్రిల్ నుంచి జార్ఖండ్ రాష్ట్ర న్యాయ సేవల అథారిటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్‌గా అపరేష్ కుమార్ నియమితులయ్యారు. ఇక 2022 నుంచి 2023 వరకు జార్ఖండ్ హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తిగా పనిచేశారు. 2023, ఏప్రిల్ 17న త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్ పదోన్నతి పొందారు.

## జూన్ 2న రాజీవ్ యువవికాస కార్యక్రమం

(మొదటి పేజీ తరువాయి)

ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన అన్నారు. బుధవారం భట్టి విక్రమార్క, రాష్ట్ర బి.సి.సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామ కృష్ణా రావులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాజీవ్ యువ వికాసం పథకం అమలు ప్రగతిని అన్ని జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఆశలను ముందుకు తీసుకు వెళ్లే క్రమంలో గౌరవ ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా 5 లక్షల మంది యువతకు 6 వేల 250 కోట్లతో స్వయం ఉపాధి కల్పించ నున్నారని భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ, లబ్ధిదారులకు నిజమైన లబ్ధి చేకూరే విధంగా యూనిట్ల ఎంపిక ఉండాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. తద్వారా ఎంచుకున్న యూనిట్ల ద్వారా యువతి యువకులకు ఆదాయ వనరుగా, లబ్ధిదారుని కుటుంబం ఆర్థికంగా బలపడే విధంగా రాజీవ్ యువ వికాసం పథకం తోడ్పడాలని సి.ఎస్ అధికారులకు సూచించారు. దశల వారిగా జరిగే లబ్ధిదారుల ఎంపిక పక్రియలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. లబ్ధిదారులకు శిక్షణ, క్షేత్ర స్థాయిలో యూనిట్ల గ్రౌండింగ్ వరకు అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బ్యాంకర్లతో సమన్వయం చేసుకొని ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు.

## 2025 మే 29, గురువారం తెలుగు పంచాంగం




**మాసం - పక్షం**
మాసం: జ్యేష్ఠమాసం (అమాంత)
పక్షం: శుక్లపక్షం
**తిథి**
తదియ: మే 29, ఉదయం 1:54 నుండి రాత్రి 11:18 వరకు
చవితి: మే 29, రాత్రి 11:18 నుండి మే 30, రాత్రి 9:23 వరకు
**నక్షత్రం**
ఆరుద్ర: మే 29, తెల్లవారుజామున 12:29 నుండి రాత్రి 10:38 వరకు
పునర్వసు: మే 29, రాత్రి 10:38 నుండి మే 30, రాత్రి 9:29 వరకు
**సూర్యోదయం - సూర్యాస్తమయం**
సూర్యోదయం: ఉదయం 5:45
సూర్యాస్తమయం: సాయంత్రం 6:41
**చంద్రోదయం - చంద్రాస్తమయం**
చంద్రోదయం: ఉదయం 6:25
చంద్రాస్తమయం: రాత్రి 8:48
**శుభ సమయాలు**
బ్రహ్మ ముహూర్తం: ఉదయం 4:08 నుండి 4:56 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 11:47 నుండి 12:39 వరకు
అమృతకాలం: మధ్యాహ్నం 1:24 నుండి 2:52 వరకు
**అశుభ సమయాలు**
రాహుకాలం: మధ్యాహ్నం 1:50 నుండి 3:27 వరకు
యమగండం: ఉదయం 5:45 నుండి 7:22 వరకు
గులిక కాలం: ఉదయం 8:59 నుండి 10:36 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 10:04 నుండి 10:55 వరకు
మధ్యాహ్నం 3:14 నుండి 4:06 వరకు
వర్జ్యం: ఉదయం 8:14 నుండి 9:43 వరకు

# రూ.25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ రెవెన్యూ ఇన్స్‌పెక్టర్



**హైదరాబాద్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):** హైదరాబాద్ -ముషీరాబాద్ తహసీల్దార్ కార్యాలయంలో ఒక వ్యక్తి వద్ద ఫ్యామిలీ సర్టిఫికెట్ కోసం లక్ష రూపాయలు డిమాండ్ చేసిన రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ మహేష్ దీంతో బాధితుడి ఫిర్యాదు మేరకు దాడులు చేసి, రూ.25 వేలు లంచం తీసుకుంటున్న ఆర్ఐని రెడ్ హ్యాండెడ్ గా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

# గోవులను కాపాడాలని వినతి పత్రం అందజేసిన బీజేపీ నాయకులు.



**మనోహరబాద్, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** మెదక్ జిల్లా మనోహరబాద్ మండలంలోని బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పోలీసు స్టేషన్ లో గోవుల అక్రమ రవాణాను అరికట్టాలని SI గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గోమాతలని కాపాడాలని అదే విధంగా చెక్ పోస్ట్ లు కట్టుదిట్టాం చేయాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, జిల్లా నాయకులు పాగాలా అజయ్, కొల్తూరి నరేష్ గౌడ్,మనోహరాబాద్ టౌన్ ప్రెసిడెంట్ శ్రీశైలం యాదవ్,కాళ్ళకల్ గ్రామ అధ్యక్షులు కొత్తూరి మల్లేష్ ముదిరాజ్, ఎర్ర కృష్ణ, సాయి కిరణ్ గౌడ్,సందా ప్రవీణ్ యాదవ్,ప్రణయ్, చల్ల నరేందర్,రచ్చ శ్రీకాంత్,పంది నవీన్ మరియు నాయకులు పాల్గొన్నారు.

# సొంతింటి కల సాకారమవుతున్న వేళ



**ఆమనగల్లు, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఇంటివెంటనే ఆత్మగౌరవం అంటూ ప్రతి గృహహీన కుటుంబానికి వాస్తవిక అండగా నిలుస్తామని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు చంద్రాయన్‌పల్లి తాండలో, మున్సిపల్ అధ్యక్షుడు వస్పుల మానయ్య, కాంగ్రెస్ పార్టీ నేతలు కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేశారు. ప్రతి కుటుంబానికి సరైన వసతి కల్పించే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది అని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాగ్య నాయక్, శ్రీను నాయక్, శ్రీధర్ నాయక్, హర్య నాయక్, గోపాల్ నాయక్, మల్లేష్ నాయక్, రవి నాయక్, రమేష్ నాయక్, హేమ్లు నాయక్, సోమ్లు నాయక్, కవిత, గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్

## -అభివృద్ధికి మైలురాయి



**తలకొండపల్లి, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** తలకొండపల్లి మండలానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల రావడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నియోజకవర్గ యువతకు ఆధునిక విద్యను అందించేందుకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చేసిన కృషి అభినందనీయమని పలువురు నేతలు అన్నారు. ఈ సందర్భంగా తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ మాట్లాడుతూ, విద్యావంతుడు భవిష్యత్తుకు బాటసారి అవుతాడని, అన్ని వర్గాల విద్యార్థులకు సమానమైన అవకాశాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసిందని అన్నారు. రేవంత్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులకు శిక్షణ ఇచ్చి, సమాజంలో మార్పు తీసుకురావాలన్న దిశగా యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్‌లను ఏర్పాటు చేయడం సమానత్వానికి దోహదపడుతుందని అన్నారు.

# వల్లంపహాడ్ బ్రిడ్జి వద్ద గుంతలు పడ్డ రోడ్డు కు మరమ్మతులు చేపట్టాలనిఆర్ అండ్ బి [ఈ. ఈ ]కి కోలగని శ్రీనివాస్ వినతి



**కరీంనగర్, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** కరీంనగర్ నుండి చొప్పదండి రోడ్లో వల్లం పహాడ్ బ్రిడ్జి వద్ద ఆర్ అండ్ బి రోడ్డు పూర్తిగా గుంతల మయంగా మారిందని, రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చడానికి తక్షణం చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం రోజున మాజీ కార్పొరేటర్ కోలగని శ్రీనివాస్ ఆర్ అండ్ బి ఈ ఈ కి వినతి పత్రం సమర్పించారు. నిత్యం వందలాది వాహనాల రాకపోకలతో బిజీగా ఉండే ఈ రోడ్డులో భారీ గుంతలు ఏర్పడడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వినతిపత్రంలో కొలగని శ్రీనివాస్ పేర్కొన్నారు. అకాల వర్షాల కారణంగా గుంతల్లో నీరు నిలిచి ప్రమాదకరంగా రహదారి మారిందని, గుంతల పరిస్థితి తెలియక వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రాంతంలో ప్రాణ నష్టం జరగడంతో పాటు, పలువురు గాయాల పాలైన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. వల్లంపహాడ్ బ్రిడ్జి వద్ద ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకొని, ఆర్ అండ్ బి రోడ్ లో ఏర్పడ్డ గుంతలను తారుతో పూడ్చడానికి తక్షణం చర్యలు చేపట్టాలని కో లగని శ్రీనివాస్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

**మేడ్చల్ జిల్లా మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)** అనారోగ్యం కారణంగా చెట్టుకు ఉరి వేసుకుని ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన శామీర్ పేట్ పోలీస్ స్టేషన్ లో బుధవారం చోటు చేసుకుంది. శామీర్ పేట్ పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం .... శామీర్ పేట్ మండలం లాల్ గడి మలక్ పేట్ గ్రామానికి చెందిన కొండి మల్లేశ్ (57) కూలి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంతకాలంగా మల్లేష్ అనారోగ్యం కారణంగా భాద పడుతున్నాడు. అలియాబాద్ శివారు ప్రాంతంలోని చెట్టుకు తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించారు. మృతదేహాన్ని పోస్టమార్టం నిమిత్తం మేడ్చల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు శామీర్ పేట్ పోలీసులు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర తరపున మహా నాడు వేదిక పైన పొలిట్ బ్యూరో సభ్యులు మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింములు



**షాద్ నగర్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)** : క్రమశిక్షణ కలిగిన రాజకీయ నాయకులకు, కార్యకర్తలకు పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయి అనడానికి ప్రత్యక్ష నిదర్శనమే ఆంధ్ర ప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన మహానాడు కార్యక్రమం. నిబద్ధతతో నిజాయితీగా పార్టీ కోసం పనిచేసే నాయకులకు పార్టీ ఎప్పుడూ ఉన్నత స్థానం ఇచ్చి గౌరవిస్తుందనడానికి ప్రత్యక్ష సాక్ష్యమే మన షాద్ నగర్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులుకు ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న మహానాడులో వేదికపై సముచిత స్థానం కల్పించి, ఆయనను మర్యాదగా గౌరవించడం పార్టీపై నాయకులకు ఉన్న అభిమానానికి, క్రమశిక్షణ కలిగిన నాయకులకు పార్టీలో సముచిత స్థానం ఉంటుందని ఇదే ప్రత్యేక నిదర్శనం. వాస్తవ విషయంలోకి వెళితే తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచిన మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, ఆ తర్వాత జరిగిన ఎన్నో ఎలక్షన్లలో తెలుగుదేశం పార్టీ మిగతా పార్టీలతో పొత్తులు పెట్టుకున్న సమయంలో పార్టీ ఆదేశాల మేరకు ఏ పార్టీతో భక్తులు ఉంటే ఆ పార్టీ విజయం కోసం తీవ్రంగా శ్రమించిన విషయం నియోజకవర్గ ప్రజలందరికి ఇప్పటికీ గుర్తున్న విషయమే. తెలంగాణ విభజన తరువాత ఆంధ్రప్రదేశ్లో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండి, తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఉనికిలో లేనప్పటికీ, ఇప్పటికీ కూడా తెలుగుదేశం పార్టీ అంటే బక్కని నరసింహులు అనే విధంగా, పార్టీలు మారకుండా తెలుగుదేశం పార్టీని అంటిపెట్టుకొని రాజకీయరంగంలో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులుకు ఆంధ్రప్రదేశ్లోని మహానాడు లో ఈ రకమైన సముచిత స్థానం కల్పించడం సమంజసమైనదేనని షాద్నగర్ పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తండ్రి కొడుకుల మధ్య బక్కని నరసింహులు కూర్చోవడం, మహానాడులో పాల్గొనడం, మహానాడులో పలు అభివృద్ధి పనులపై చర్చించుకోవడం, కార్యకర్తలతో ముఖాముఖి సంభాషణలు మన షాద్నగర్ పట్టణానికే వన్నె తెచ్చేవిగా ఉన్నాయని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటాం

**- ఈనెల 30న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నాను విజయవంతం చేయండి....**
**- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్**



**చేవెళ్ల, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం శంకర్పల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం శంకర్పల్లి మండల కమిటీ అధ్యక్షుడు బోడ మల్లేష్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు తెలుసుకోవడం కోసం శంకర్పల్లి మండల పరిధిలోని దోబీ పెట్ గ్రామానికి వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాడిగళ్ల భాస్కర్ హాజరై మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల వేతన బకాయిలు విడుదల చేయాలని, పట్టణ పేదలకు ఉపాధి హామీ పని అమలు చేయాలని, రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, 200 రోజులు పని దినాలు కల్పించాలని,ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం మే 30న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వేల మందితో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్లో ఉన్న బిల్లులు విడుదల చేయాలని, కొత్త జాబ్ కార్డులు ఇవ్వాలని, భార్యాభర్తలకు గడ్డపార, తట్ట, పారా,కొడవలి,గొడ్డలి తదితర పనిముట్లు ఇవ్వాలని ఫీల్డ్ అసిస్టెంట్ల పెండింగ్ వేతనాలు ఇవ్వాలని తదితర సమస్యలపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమానికి శంకర్పల్లి మండల పరిధిలోని ఉపాధి హామీ కూలీలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేదల పొట్ట కొట్టే కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలపై తెలంగాణ రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు కేంద్ర మంత్రులు మాట్లాడడం లేదని అన్నారు కేంద్రం మెడలు వంచి ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకుంటామని తెలిపారు ఈ కార్యక్రమంలో లిసీపీఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు నర్సింలు రవి రాములు బాల్ రెడ్డి వెంకటేశం ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

నిజం బయటికి తీయడం కోసం , నిజాయితీ కోసం నీలగిరి ఎక్స్‌ప్రెస్! న్యూస్ సంప్రదించండి.

అన్నివేళలా మీతో పాటు ఉంటుంది

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# ఇది యుద్ధం కాదు ఆపరేషన్... బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజభూపాల్ గౌడ్

-షాద్ నగర్ లో తిరంగా ర్యాలీ ఘనంగా విజయవంతం

-ఖబర్దార్ పాకిస్తాన్ గూండాల్లారా అని నినాదాలతో హోరెత్తిన ర్యాలీ..

-పార్టీలకు అతీతంగా పెద్ద ఎత్తున విచ్చేసిన దేశభక్తులు




**షాద్ నగర్, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

షాద్ నగర్ నియోజక వర్గంలో పార్టీలకు అతీతంగా భారత సైనికులు ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేసినందుకు షాద్ నగర్ నియోజక వర్గంలో ఉన్నటువంటి కులసంఘాలు బీసీ సేన టీచర్స్ అసోసియేషన్ లాయర్స్ అసోసియేషన్ మానవహక్కుల సంఘం బిజెపి, కాంగ్రెస్ , తెరాస, విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ తదితర సంఘాలు హాజరై పెద్దయెత్తున షాద్ నగర్ చౌరస్తా నుండి ఛత్రపతి విగ్రహ దగ్గర నుండి తిరిగి కాలేజ్ రోడ్ నుండి మళ్లీ చౌరస్తా వద్దకు పెద్ద ఎత్తున పాకిస్తాన్ గుండాళ్లరా కబర్దార్ అంటూ నినాదాలు చేస్తూ రావటం జరిగింది చౌరస్తాలో ఏర్పాటు చేసిన స్టేజి మీద బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ బిజెపి షాద్ నగర్ ఇంచార్జ్ అందె బాబయ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి పాలమూరు విష్ణు వర్ధన్ రెడ్డి రిటైడ్ ఆర్మీ శ్రీనివాస్ రెడ్డి, భాజపా పట్టణ అధ్యక్షుడు హరి భూషణ్ పటేల్ బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ అసెంబ్లీ అధ్యక్షులు శేఖరప్ప వరలక్ష్మి, జయ స్వాతంత్ర్య సమర యోధులు నాగిళ్ల గోపాల్ ఆర్య వైశ్య సంఘం మలిపెద్ది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇది భారత సైనికులు చేసింది యుద్ధం కాదు ఆపరేషన్ అన్న విషయం గుర్తుపెట్టుకోవాలి ఆపరేషన్ అంటే దెబ్బ తగిలిన చోటనే ట్రీట్మెంట్ ఇవ్వటం అందుకే ఆపరేషన్ సింధూర్ తో మన భారతీయులను చంపిన పాకిస్తాన్ ఉగ్రవాదులను చంపి భారతసైనికులు విజయం సాధించారని వారు అన్నారు. ఆపరేషన్ సింధూర్ ని భారత్ ప్రధాని నరేంద్ర మోదీ మహిళల చేతిలో పెట్టి పాకిస్తానీ ఉగ్రవాదులు ప్రాణాలను తియ్యటానికి మా దేశ ఆడవాళ్ళ శక్తి చాలు అని నిరూపించాడు అదే కాకుండా హిందూ ముస్లిం బేధాలు లేవు మాకు అని నిరూపించాడు. ఈ కార్యక్రమంలో న్యాయవాది చెంది మహేందర్ రెడ్డి, వెంకటేష్ గుప్తా, మురళి చెట్ల వెంకటేష్, వంశీ కృష్ణ, ప్యాట అశోక్, కూర్మయ్య మనోహర్ ప్యాట శ్రీకాంత్ జలజ శంకర్ మమత తదితర దేశ భక్తులు పాల్గొన్నారు.

# జూన్ 1వ తేదీన డల్లాస్ లో జరగనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

డల్లాస్ కు బయలుదేరిన మాజీ ఎంపీపీ వై రవీందర్ యాదవ్



**షాద్ నగర్, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

జూన్ 1న డల్లాస్‌లో జరగనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం మరియు బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి బయలుదేరిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ కు వీడ్కోలు పలికిన షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు.

# ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన వాహనాలకు వేలం పాట




**కల్వకుర్తి, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

కల్వకుర్తి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఎక్సైజ్ కార్యాలయం నందు కల్వకుర్తి సర్కిల్ పరిధిలో ఎక్సైజ్ నేరంలో పట్టుబడిన వాహనాల వేలంపాట ప్రక్రియను నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి ప్రకటనలో తెలియజేశారు. నేరాలలో పట్టుబడిన ద్విచక్ర వాహనాలు,త్రి చక్ర వాహనాలు,ఫోర్ వీలర్ వాహనాలను వేలం వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ వేలంపాటలో పాల్గొనదలచిన వారు నిర్ణీత రుసుము డిపాజిట్ గా చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని సీఐ కోరారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు- దేప భాస్కర్ రెడ్డి

-ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

-ఇందిరమ్మ రాజ్యంలో.. పేదవాడి కళ్ళల్లో ఆనందం



**మహేశ్వరం,మే28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని గంగారం తండా మరియు సిరిగిరి పురం గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలను అందజేసి అనంతరం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు & టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూన యాదయ్య,కాకి ఈశ్వర్ ముదిరాజ్, ఆవుల యాదయ్య,రాజు నాయక్, లాజర్, పాండు నాయక్, జంగయ్య,సూర్య నాయక్, రవి నాయక్, సోమేశ్, వడ్డె శీను,వెంకటేష్ గౌడ్,లక్ష్మారెడ్డి,నర్సింగ్ రావు బిక్ష నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# శిశువులను కిడ్నాప్ చేసి అమ్మేస్తున్నా ముఠా అరెస్ట్..



**సూర్య పేట, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్):**


రాజస్థాన్, ఉత్తరప్రదేశ్, గుజరాత్ నుండి పసి పిల్లలను ఎత్తుకొచ్చి అమ్ముతున్న ముఠాను సూర్యాపేటలో అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు ఆరుగురు మహిళలు, నలుగురు పురుషులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద ఉన్న 16 నెలల బాలుడిని చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించిన పోలీసులు ఇతర రాష్ట్రాల నుండి శిశువులను కిడ్నాప్ చేసి, ఒక్కో శిశువును రూ. 3 లక్షల నుండి రూ. 7 లక్షల వరకు అమ్ముతున్నట్టు పోలీసులు గుర్తించారు.

# ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల

-గ్రామాలలో ఇందిరమ్మ రాజ్యం...!

-ఇంద్రమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

- ముఖ్య అతిథిగా కందుల సమత ప్రకాష్



**మహేశ్వరం,మే28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**

రంగారెడ్డి జిల్లామహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలంలోని పోరండ్ల గ్రామంలో ఈరోజు ఇంద్రమ్మ ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు కందుల సమత ప్రకాష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇల్లు కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉంది. ఇంద్రమ్మ ఇళ్ల ద్వారా ఎంతోమందికి స్వంత గృహం కలగడం జరుగుతోంది అనితెలియజేశారు. కార్యక్రమంలో గోవింద్ స్పెషల్ ఆఫీసర్,పెంజెర్ల యాదయ్య మహేశ్వరం మండలం ఎసి సెల్ జనరల్ సెక్రటరీ,మదిలాపురం పాండు ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షుడు,కమిటీ సభ్యులు:బుడుగు కుమార్,ఇరముని మంజుల,మోడీ మంజుల, పెంజెర్ల మలేష్,రాజు స్వర్ణగంటి పంచాయతీ కార్యదర్శి,బుడుగు రాఘవేందర్ గ్రామ శాఖ అధ్యక్షుడు,గూడ దామోదర్ రావు మండలం కురుమ సంఘం ఉపాధ్యక్షుడు,ఎర్ర యాదయ్య, తవిటి పాపయ్య, బుడుగు అంజయ్య,నందిగామ చంద్రశేఖర్,మొడి శేఖర్,జట్ట శ్రీను మాజీ గ్రామ సభ్యుడు అలాగే, మహిళలు,గ్రామస్తులు,నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ప్రతినిధి ఎర్ర నవీన్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం గ్రామస్థుల్లో ఆనందోత్సాహాలను కలిగించింది.

# చర్లపల్లిలో ఘనంగా ఎన్ టి ఆర్ 102వ జయంతి వేడుకలు.....

**కాప్రా మే 28( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

పేదల,బడుగు బలహీన వర్గాల పార్టీ తెలుగుదేశం అని చర్లపల్లి కంటెస్టెంట్ కార్పొరేటర్ టిడిపి ఫౌండర్ సభ్యులు రుద్రగోని రామచందర్ గౌడ్ అన్నారు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామారావు 102 వ జయంతి సందర్భంగా చర్లపల్లి డివిజన్ పరిధిలోని పెద్ద చర్లపల్లి చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు ఈ కార్యక్రమంలో రాగీరు సత్యనారాయణ గౌడ్ కె ప్రేమ గౌడ్ రాగీరి నాదం కేకే రావు సత్యం యాదవ్ ఉతిష్ణ నందన్ గౌడ్ బాలకృష్ణ గౌడ్ సురేష్ గుప్తా బీరప్ప కే కుమార్ లు పాల్గొన్నారు.

# బ్లాస్టింగ్ చేస్తేనే ఆ టన్నెల్ తవ్వగలం



**నాగర్ కర్నూల్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్):**

ఎస్ఎల్‌బీసీ టన్నెల్ విషయంలో ప్రభుత్వానికి కీలక సూచనలు చేసిన సాంకేతిక కమిటీ ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో టీబీఎంతో తవ్వకాలు అసాధ్యమని, డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ పద్ధతిలోనే తవ్వగలరని ప్రభుత్వానికి సిఫార్సు చేసిన సాంకేతిక కమిటీ శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్ (ఎస్ఎల్‌బీసీ) ఇన్లెట్ వైపు సొరంగం తవ్వకానికి సంబంధించి ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ ప్రభుత్వానికి కీలక సూచనలు చేసింది ఇన్లెట్ వైపు నుండి టీబీఎం పద్ధతిలో తవ్వకాలు ఆపివేయాలని డీబీఎం (డ్రిల్లింగ్ & బ్లాస్టింగ్ మెథడ్) లోనే తవ్వకాలు జరపాలని, కేంద్ర అటవీ పర్యావరణ, వాతావరణ శాఖ జారీ చేసిన అనుమతులకు లోబడి పనులు కొనసాగించాలని సూచించిన కమిటీ సొరంగంలో చిక్కుకున్న వారి కోసం నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రాక్ మెకానిక్స్ (ఇన్ఐఆర్ఎం) సహాయం తీసుకోవాలని, ప్రమాద జోన్లో ఉన్న 50 మీటర్లపై జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ), జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ (ఎన్జీఆర్ఐ) ద్వారా సమగ్ర సర్వే చేయించాలని సూచించిన కమిటీ ఈ నెల 30వ తేదీలోగా టన్నెల్లో భూసాంకేతిక (జియో టెక్నికల్) పరీక్షలు, జూన్ 30వ తేదీలోగా సమగ్ర సర్వే, ఆగస్టు నెల కల్లా సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయాలని సిఫార్సు చేసిన సాంకేతిక కమిటీ డ్రిల్లింగ్ & బ్లాస్టింగ్ పద్ధతికి అయ్యే ఖర్చు అంచనా వేయాలని, మిగతా పనులు ఎప్పటిలోగా పూర్తి చేస్తారో నిర్మాణ సంస్థ (జయప్రకాష్ అసోసియేట్స్) నుంచి ప్రణాళిక తీసుకోవాలని సిఫార్సు చేసిన సాంకేతిక కమిటీ తెలిపారు.

# సిపిఐ కరీంనగర్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన పంజాల శ్రీనివాస్.




**కరీంనగర్, మే 28( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**

భారత కమ్యూనిస్టు పార్టీ కరీంనగర్ జిల్లా 23వ మహాసభలు రెండు రోజులపాటు నగరంలోని లక్ష్మీ నగర్ లో గల మధు గార్డెన్ లో జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ హాజరయ్యారు. జిల్లా మహాసభలో నూతన కార్యవర్గం కౌన్సిల్ ఎన్నిక జరిగింది. 14 మందితో కార్యవర్గం 35 మందితో కౌన్సిల్, ఐదుగురు క్యాండిడేట్ సభ్యులు నలుగురు ఆహ్వానితులను మహాసభలో ఎన్నుకోవడం జరిగిందని, నూతన జిల్లా కార్యదర్శిగా పంజాల శ్రీనివాస్ ఎన్నికైనట్లు రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్ ప్రకటించారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,తాజా మాజీ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి తెలిపారు.

# 50 మూగజీవలు మృతి





- బాధితుడికి కేవిల్ఆర్ ఆపన్నహస్తం
-అనారోగ్యంతో చనిపోయిన గొర్రెలు - మేకలు
-మహేశ్వరం మండలం డీజే తండాలో ఘటన
-కేవిల్ఆర్ ట్రస్టు ద్వారా దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 50వేల రూపాయల అందజేత
-ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలు, పిడుగుపాటుకు 50 గొర్రెలు మృతి

**మహేశ్వరం,మే28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డీజే తండాలో 50 మూగజీవాలు మృతి చెందిన విషయం తెలుసుకున్న మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి... కెవిల్ఆర్ ట్రస్టు ద్వారా రూ. 50వేల ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు.భారీ వర్షాలకు పంటలు నష్టపోవడమే కాకుండా మూగజీవలు సైతం అనారోగ్యం పాలవుతున్నాయని దేప భాస్కర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.పిడుగుపాటు, వీధి కుక్కల దాడిలో 50 గొర్రెలు - మేకలు మృత్యువాత పడటం రైతుకు తీవ్ర నష్టం వాటిల్లిందని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వ సహాయం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్యా నాయక్, కూన యాదయ్య, కాకి ఈశ్వర్ ముదిరాజ్, వత్తుల రఘుపతి, బంగారు గల్లా, లాజర్, సేవాదళ్ అధ్యక్షుడు హరికృష్ణ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అల్లే బిక్షపతి, సేవియా నాయక్, గోపాల్ నాయక్, మోహన్ నాయక్, రామావత్ గోపాల్, మెగావత్ అర్య, రమావత్ యాది తదితరులు పాల్గొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెల మృత్యువాత

-రెక్కాడితేగానీ.... డొక్కాడని జీవితాలు శ్రీరాములు
-జీవనోపాధి కోల్పోయిన డాక్య నాయక్ కుటుంబాన్ని పరామర్శించిన శ్రీరాములు అందెల
-డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన అందెల....

**మహేశ్వరం ,మే28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం డిజి తాండ పరిధిలోని రైతు డాక్య నాయక్ కీ చెందిన 36 గొర్రెలు వీధి కుక్కల దాడిలో మృత్యువాత పడటం, 20పైగా గాయలపాలు కావడం జరిగింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు డిజి తాండకి వెళ్లి.. డాక్య నాయక్ జరిగిన సంఘటనని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రైతు కీ చెందిన గొర్రెలు పిచ్చి కుక్కల దాడిలో మృత్యువాత పడటం చాలా భాధాకరమైన సంఘటన అని అన్నారు. డాక్య నాయక్ కుటుంబం ఆత్మస్థైరం కోల్పోకుండా ధైర్యం గా ఉండాలని కోరారు. ఈ విషయాన్నీ స్థానిక తహసీల్దార్ తో ఫోన్లో మాట్లాడుతూ...డాక్య నాయక్ కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడదని ప్రధాన జీవనదారం పైన దాడి జరిగిందని ప్రభుత్వం తరుపున అధికారులను పంపించి నివేదిక తెప్పించుకొని ఆ కుటుంబానికి ఆర్థికంగా 5 లక్షల ఎక్స్‌గ్రెషియా వచ్చేవిధంగా కృషి చేయాలని కోరడం జరిగింది... ఆ తర్వాత గ్రామ పంచాయతీ కార్యదర్శితో ఫోన్ లో మాట్లాడుతూ జిహెచ్ఎంసి నుండి వీధి కుక్కలను తీసుకువచ్చి గ్రామ శివారులలో వదులుతుంటే మీ సిబ్బంది మీరు నిద్రపోతున్నారా అని ప్రశ్నించడం జరిగింది. ఈ రోజు కుక్కల దాడి లో గొర్రెలు రేపటి నాడు చిన్న పిల్లపైన దాడి జరిగితే పరిస్థితి ఏంటని నిలదీయడం జరిగింది.వెంటనే గ్రామ పంచాయతీ సిబ్బంది తో వీధి కుక్కలను గ్రామంలో లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం శ్రీరాములు డాక్య నాయక్ కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు యాదిష్, కిసాన్ మోర్చా జాతీయ నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షులు శ్రవణ్, మాజీ ప్రజాప్రతినిధులు శ్రీరాములు యాదవ్, రఘువీర్, బిజెపి సీనియర్ నాయకులు ముత్యం, హనుమంతు నాయక్, పంతు నాయక్, హరిలాల్, కృష్ణా నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ఇందిరమ్మ రాజ్యంలో తీరిన సొంత ఇంటి కల

-సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ.



**మహేశ్వరం,మే28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
ఇందిరమ్మ రాజ్యం వచ్చాక గ్రామాల్లో పేదల సొంత ఇంటి కలలు నెరవేరుతున్నాయని సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ తెలిపారు.బుధవారం మహేశ్వరం మండలంలోని కోళ్ల పడకల్ గ్రామంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ గృహాలకు కోళ్ల పడకల్ విలేజ్ సెక్రటరీ ఆధ్వర్యంలో..సొసైటీ డైరెక్టర్ నాగుల సత్యనారాయణ ఇందిరమ్మ లబ్ధిదారులైన కుమ్మరి జయమ్మ మరియు ఎర్రకోటమ్మ ఇంటి స్థలాలకు ముగ్గు పోసి శంకుస్థాపన కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఇందిరమ్మ గృహ లబ్ధిదారులకు ప్రోసిడింగులను అందజేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..ఇందిరమ్మ రాజ్యంలో పేదల కలలు సాకారం అవుతున్నాయని స్థానిక మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కృషితో మొదటి విడతలు అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ గృహాలను మంజూరు చేశామని ఇంకా అనేక విడతల ద్వారా ఇండ్లు లేని పేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎలుకటి కృష్ణ మంగళ కిషోర్ సేవియా నాయక్ తదితరులు పాల్గొన్నారు.


# మంచాలలో విద్యా కమిషన్ చైర్మన్ పర్యటన



**మంచాల, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మంచాల పాఠశాలలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర విద్యా కమిషనర్ చైర్మన్ ఆకునూరి మురళి, రంగారెడ్డి జిల్లా విద్యాధికారి సుసింధర్ రావు, రాష్ట్ర విద్యా కమిషనర్ సభ్యురాలు పద్మ జ జోష్ణ బుధవారం సందర్శించారు. లి"భారతీయ విద్యా భవన్ తరహాలో మంచాల పాఠశాల అభివృద్ధి సాధించాలి"లి అనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామని తెలిపారు. విద్యా రంగంలో మరింత పటిష్టమైన పునాది ఏర్పాటుకు, వచ్చే నెల జూన్ 6న శుక్రవారం ఉదయం 9 గంటలకు లిమంచాల పాఠశాల ప్రాంగణంలో ప్రత్యేక సమావేశంలి ఏర్పాటు చేయనున్నారు. గ్రామ పెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువత, సామాజిక కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు పాల్గొనాల్సిందిగా కోరారు. లి"సమాజ నిర్మాణంలో విద్య కీలకమైన శక్తి"లి అంటూ విద్యాధికారి అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో లిమండల విద్యాధికారి రాందాస్, మంచాల బాలుర ఉన్నత పాఠశాల ఇంచార్జ్ తుల్జారామ్, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఝాన్సీ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రూబియానా, సీఆర్పీలు, ఉపాధ్యాయులులి పాల్గొన్నారు. లి"విద్యలో మార్పు తెచ్చేందుకు ఇటువంటి అడుగులు అత్యంత అవసరం"లి అని విద్యా వేత్తలు అభిప్రాయపడ్డారు.

# ప్రతి పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

ఇందిరమ్మ రాజ్యంలోనే పేదవాడికి న్యాయం జరుగుతుంది



**మహేశ్వరం,మే28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం అమీర్పేట్ గ్రామంలో మద్దూరి వరలక్ష్మి మద్దూరి శ్రీనివాస్ ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న సీనియర్ నాయకులు కేజె ప్రసాద్ గ్రామ ఇంద్రమ్మ కమిటీ అధ్యక్షులు ఆవుల రఘుపతి ఇంద్రమ్మ కమిటీ సభ్యులు కడల భాస్కర్ మరియు గ్రామ శాఖ అధ్యక్షులు హైతవాద రాజేందర్ ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షులు ఎన్ బాలరాజ్ గోల్కొండ శ్రీనివాస్ విద్యా కమిటీ చైర్మన్ గ్రామ పెద్దలు మద్దూరి చంద్రయ్య మద్దూరి చంద్రమోహన్ మాధురి పద్మారావు ఎలిటం బిక్షపతి తదితరులు పాల్గొనడం జరిగింది..

# సనా ఎయిర్‌పోర్ట్‌పై ఇజ్రాయెల్ దాడులు..

-విమానాలు ధ్వంసం

**యెమెన్ మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యెమెన్ లోని హౌతీ రెబల్స్ ఆధీనంలో ఉన్న సనా ఎయిర్‌పోర్ట్‌పై ఇజ్రాయెల్ దళాలు మరోసారి విరుచుకుపడ్డాయి. ఎయిర్‌పోర్ట్‌లోని విమానాలను ఐడీఎఫ్ ఫైటర్ జెట్లు ధ్వంసం చేశాయి. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ రక్షణ మంత్రి తాజాగా ప్రకటించారు. సనా ఎయిర్‌పోర్ట్ లోని హౌతీ ఉగ్రవాదులే లక్ష్యంగా దాడులు చేసినట్లు తెలిపారు. హౌతీల చివరి విమానాన్ని కూడా ధ్వంసం చేసినట్లు చెప్పారు. ఇజ్రాయెల్‌పై దాడులు చేసేవారెవరైనా సరే భారీ మూల్యం చెల్లించాల్సిందే అని ఈ సందర్భంగా హెచ్చరించారు.యెమెన్‌లోని హౌతీ రెబల్స్ పాలస్తీనాలోని హమాస్‌కు మద్దతుగా ఇజ్రాయెల్‌పై దాడులు చేపడుతున్న విషయం తెలిసిందే.

# దివంగత సంతోష్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం...



**సికింద్రాబాద్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
సికింద్రాబాద్ నియోజక వర్గం మున్నూరు కాపుసంఘం అధ్యక్షులు చేపూరి వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో బి.సంతోష్ కుమార్ మరణించి నందు వల్ల వాళ్ళ కుటుంబానికి నిత్యావసర వస్తువుల తో పాటు కొంత ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మన మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిల్లి శ్రీనివాసరావు తో చర్చించి మహా సంఘం తరపున సహాయం చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం లో చోక నారాయణ, బల్లురి శంకర్, మరియు వినోద్ కుమార్. పాల్గొన్నారు.

# తూప్రాన్, మనోహరాబాద్‌లో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన







**మెదక్, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
మెదక్ జిల్లా తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో బుధవారం జిల్లా కలెక్టర్ పర్యటించారు. మనోహరాబాద్ మండలం దండుపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి, లి"ధాన్యం కొనుగోలు వేగంగా పూర్తి చేయాలి"లి అంటూ నిర్వాహకులను ఆదేశించారు. లి"తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది"లి అని హామీ ఇచ్చారు. తూప్రాన్ మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇల్లు మోడల్ హౌస్‌ను పరిశీలించడంతో పాటు, నిర్మాణంలో ఉన్న లిఇంటిగ్రేటెడ్ మండల్ కాంప్లెక్స్‌లి పనులను, రైతు బజార్‌ను సంబంధిత అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించి, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మార్గదర్శకాలు సూచించారు. ఈ పర్యటనలో స్థానిక తహసీల్దార్, ఎంపీడీవో మరియు ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలుగువారి ఆత్మాభిమానం నిలబెట్టింది ఎన్.టి.ఆర్

**– తెలంగాణ ఆత్మగౌరవం నిలబెట్టింది కె.సి.ఆర్**
**– వనపర్తి బిఆర్ఎస్ శాఖ**



**వనపర్తి మే 29 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మాజీముఖ్యమంత్రి ఎన్.టి.ఆర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించిన బి.ఆర్.ఎస్.మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా బి.ఆర్.ఎస్ ఆధ్వర్యములో హనుమాన్ టేకిడ్ నందు ఆయన విగ్రహానికి పూలమాలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం...ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో కూడు గూడు గుడ్డ పేదవాడికి అందాలని తెలుగుదేశం పార్టీ స్థాపించి 9నెలలో అధికారంలోకి వచ్చిన ఘనత ఎన్.టి.ఆర్ అని కొనియాడారు. సంక్షేమ పథకాలకు ఆద్యుడు నందమూరి తారక రామారావు అని 2రూపాయలకు కిలో బియ్యం,పేదలకు పక్కా గృహాలుజనతా వస్త్రాలు రైతులకు హార్స్ పవర్ కు 50రూపాయలు మహిళలకు ఆస్తిలో సమాన హక్కమహిళా యూనివర్సిటీ కార్మిక కర్షక,హరిజన,గిరిజన బడుగు బలహీన వర్గాలకు చేయూత అందించిన ఘనత ఎన్.టి.ఆర్ది అని అన్నారు ఎన్.టి.ఆర్ తర్వాత తెలంగాణ ప్రజల ఆత్మగౌరం కోసం ఒక్కడిగా బయలుదేరిన కె.సి.ఆర్ శూన్యంలో సునామి సృష్టించి తెలంగాణ సాధించి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత కె.సి.ఆర్ ది అని అన్నారు. చలనచిత్ర చరిత్రలో రారాజుగా ప్రజల గుండెలలో దైవంగా నిలిచిన ఎన్.టి.ఆర్ ని స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మాజీ మున్సిపల్ చైర్మన్ పి.రమేష్ గౌడ్,గంధం.పరంజ్యోతి,మాజీ కౌన్సిలర్స్ బండారు.కృష్ణ, నాగన్న యాదవ్,సీనియర్ నాయకులు నందిమల్ల. రమేష్,ఎం.డి.గౌస్,సూర్యవంశం. గిరి, జోహెబ్ హుస్సేన్, అరీఫ్, ప్రభాకర్, శిరీవాటి.శంకర్, ఖాదర్మ,తోట.శ్రీను,వజ్రాల.రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా నందమూరి తారక రామారావు 101వ జయంతి వేడుకలు



**కుత్బుల్లాపూర్,మే 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఈ రోజు నందమూరి తారక రామారావు 101వ జయంతి సందర్భంగా దుండిగల్ మున్సిపాలిటీ బహదురుపల్లి పరిధిలోని నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి .ఈ సందర్భంగా హన్మంతన్న మాట్లాడుతు ప్రముఖ చలనచిత్ర నటులు, నటరత్న, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పూర్వ ముఖ్యమంత్రివర్యులు డా.నందమూరి తారకరామారావు జయంతిని పురస్కరించుకుని వారికి ఘననివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ , గడ్డం రాజేందర్ రెడ్డి, కొలన్ జీవన్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, గణేష్, కుమార్ యాదవ్, సాధుయాదవ్ మరియు తదితర నాయకులు పాల్గొన్నారు..

## నందమూరి తారక రామారావు జయంతి సందర్భంగా ఘన నివాళి



**కుత్బుల్లాపూర్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 125వ డివిజన్ గాజులరామారంలో, ఉషా ముల్లపూడి హాస్పిటల్ సమీపంలో లినందమూరి తారక రామారావు జయంతిలి పురస్కరించుకుని ఘన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నాయకులు లిసొంటిరెడ్డి పున్నారెడ్డిలి పాల్గొని, మహేష్ బాబు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ మాలా మాలుగా నివాళులు అర్పించారు. అదేవిధంగా ఏవి రావు ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ భీమ్ రెడ్డి సహకారంతో ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడంతో పాటు, పేద పిల్లలకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారులి. ప్రజాసేవా దృక్పథంతో చేపట్టిన ఈ కార్యక్రమాలు మరింత చైతన్యాన్ని కలిగించాయని స్థానికులు అభిప్రాయపడ్డారు.

## సురవరం తెలంగాణ ఆత్మగౌరవ ప్రతీక: రెడ్డి సేవాసమితి




**వనపర్తి,మే 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
భాష సాహిత్యం సాంస్కృతిక పునరుజీవనం, ప్రాంత అభివృద్ధి కోసం సురవరం చేసిన కృషి ఎనలేనిదని రెడ్డి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం సురవరం ప్రతాపరెడ్డి జయంతి పురస్కరించుకొని వనపర్తిలోని రెడ్డి సేవా సమితి భవనంలో చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ.. సాంఘిక చైతన్యానికి నిలువెత్తు స్ఫూర్తి సురవరం అన్నారు. కార్యక్రమంలో మేఘారెడ్డి, బౌద్ధారెడ్డి, సుధాకర్ రెడ్డి, నాగేశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## గోవుల అక్రమ రవాణా తనిఖీలు




**వెల్దండ మే 28 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
వెల్దండ మండల పరిధిలోని కొట్రగేట్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేయడం జరిగినది. ఈ తనికి లో భాగంగా వెటర్ని డాక్టర్ పి శ్యాంసుందర్, హెడ్ కానిస్టేబుల్ రమణ, కానిస్టేబుల్ శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది.

## తపస్ ప్రాంత అభ్యాస వర్గ కు హాజరు అయిన రంగారెడ్డి జిల్లా తపస్ బృందం




**అబ్దుల్లాపూర్ మేట్, మే 28(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్ మేట్ మండలం, బాటసింగారం గ్రామం లో నీలకంఠ విద్యాపీట్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఈ మే నెల 27 మరియు 28 వ తేదీలలో తపస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ప్రాంత అభ్యాస వర్గ కార్యక్రమంకు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే. హన్మంత్ రావు, నవాత్ సురేష్ లతో పాటు, తపస్ రాష్ట్ర బాధ్యులు, వివిధ జిల్లాల బాధ్యులు మరియు రంగారెడ్డి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోట్ల కాశి రావు, పూజరి రమేశ, రాష్ట్ర బాధ్యులు కే. శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి కృష్ణ, జిల్లా మహిళా కన్వీనర్ వనం సుమరంజిత, మహిళా కార్యకర్తలు నందిత, జ్యోతి, బిందు శ్రీ, జిల్లా బాధ్యులు పున్న రమేశ్, కృష్ణయ్య, బాలకృష్ణ, కే. రమేష్, రాంచందర్, ప్రభంధకులు గావెంకటేష్, మహేష్, లింగ స్వామి మరియు సత్యనారాయణ రెడ్డి లతో పాటు దాదాపు 260 మంది కి పైగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు ప్రపంచంలో భారతదేశం ప్రత్యేకత, ప్రపంచ రాజకీయాలు, సమాజ అభివృద్ధి లో ఉపాధ్యాయుల పాత్ర మరియు సామాజిక సమరసత వంటి అనేక అంశాల పైన సేషన్ లు మరియు చర్చలు నిర్వహించడం జరిగింది.

## ఇంటర్మీడియట్ నందు ప్రతిభ చాటిన హసితశ్రీని సన్మానించిన మాజీ మంత్రి



**వనపర్తి,మే 28( నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
కె.డి.ఆర్(32వార్డ్)కు చెందిన వరప్రసాద్ గుప్తా కుమార్తె హసితశ్రీ ఇటీవల జరిగిన ఇంటర్మీడియట్ ఎం.పి.సి గ్రూప్ నందు 470 మార్కులకుగాను 466 సాధించారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారి స్వగృహంలో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగామాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ చిరు వ్యాపారి(టీ కొట్టు)కూతురు పట్టుదలతో చదివి అగ్రర్యాంక్ సాధించడం అభినందనీయం అని ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. హసితశ్రీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. ఐ. ఐ.టి ప్రిపరేషన్ కోసం తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమములో గట్టు యాదవ్ వాకిటి శ్రీధర్,పెండెం.కురుమూర్తి యాదవ్,మాణిక్యం,నాగన్న యాదవ్, జోహెబ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్ఐ వెంకటపతికి ఘన సన్మానం




**నాగర్ కర్నూల్, మే 28(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏఎస్ఐ తగిలి వెంకటపతికి ఘన సన్మానం నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించిన ఆయన, ఏఎస్ఐగా పదోన్నతి పొందిన సందర్భంగా విద్యార్థి సంఘాలు, కుల సంఘాలు, కవులు, కళాకారులు ఆయనకు గజమాలతో, శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ, అంకితభావంతో పనిచేస్తూ పోలీస్ శాఖలో విశేషంగా సేవలందించిన వెంకటపతి, ఇప్పుడు మరింత బాధ్యతతో ప్రజా సేవకు ముందడుగు వేస్తున్నాడు" అని పేర్కొన్నారు. లి"కళా రంగంలో సేవలందిస్తూ, మహిళలపై జరుగుతున్న వివిధ దాడులను కళారూపాల్లో ప్రజలకు చైతన్యపరిచేలా చేసే సమర్థ నాయకుడిగా ఎదగాలి"లి అని ఆశించామని తెలిపారు. సన్మానం స్వీకరించిన వెంకటపతి, లి"ఈ గౌరవం నాకు మరింత బాధ్యతను గుర్తు చేస్తోంది. ప్రజలకు ఉత్తమ సేవలు అందించేందుకు, నా కర్తవ్యాన్ని నిబద్ధతతో నిర్వహించేందుకు నాపై నమ్మకాన్ని ఉంచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు"లి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల ఉద్యోగుల సంఘం నేతలు, పలువురు ప్రముఖులు, విద్యార్థి సంఘాలు, కళాకారులు పాల్గొన్నారు.

# ఎక్సైజ్ కార్యాలయం వద్ద వాహనాలు వేలం



కల్వకుర్తి మే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఈ నెల30/5/2025 తారీకు నాడు కల్వకుర్తి పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయం వద్ద వాహనాలు వేలంపాట నిర్వహిస్తున్నట్లు కల్వకుర్తి ఎక్సైజ్ సీఐ వెంకట్ రెడ్డి తెలిపారు. ఎక్సైజ్ కేసులో పట్టుబడిన బైకులు, ఆటోలు, ఫోర్ వీల్ వాహనాలు వేలం వేస్తున్నట్లు పేర్కొన్నారు. ఉదయము 10:30 నిమిషాలకు వేలంపాట ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నిర్ణీత రుసుం డిపాజిట్ చెల్లించి వేలం పాటలో పాల్గొనాలని తెలిపారు.

# బీరప్ప దేవాలయం కు 25.000 వేల రూపాయల విరాళం



వెల్దండ మే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
వెల్దండ మండల కేంద్రంలోని నిర్మాణములో ఉన్న బీరప్ప దేవాలయముకు వెల్దండ బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మరియు తెలంగాణ ఉద్యమకారుడు,బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కానుగుల జోగయ్య, 25000. వేల రూపాయలు బీరప్ప దేవాలయానికి విరాళము అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెల్దండ మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, చంద్రమోహన్ రెడ్డి, కానుగుల జోగయ్య, యువ నాయకులు జంగిలి ఆనంద్, నాగయ్య, మంగళగిరి సత్యం, వెంకటయ్య, జగన్, రవి, శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత సమీక్ష సమావేశాలు బిజెపి మండల అధ్యక్షులు జ్యోతి




అచ్చంపేట మే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
అచ్చంపేట పట్టణ కేంద్రంలో రూరర్ మండలంలోని శక్తికేంద్ర ప్రముఖ్, ప్రభారీల నియామకాల సంస్థాగత సమీక్ష బిజెపి మండల అధ్యక్షులు కాట్రావత్ జ్యోతి, అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల ఇంచార్జి బిజెపి స్టేట్ కౌన్సిల్ సభ్యులు, మోక్తల రేణయ్య, మరియు బిజెపి మాజీ మండల అధ్యక్షుడు వరికుప్పల ఆంజనేయులు, బిజెపి జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ అఖిల్ రెడ్డి, బిజెపి అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్, గోవిందు అనిల్ పాల్గొన్నారు, మండలంలో 10 శక్తి కేంద్రలకు ప్రముఖ్ మరియు ప్రభరీలను నియమించడం జరిగింది.

# టీసీఎస్ సీఈవో కే శ్రీనివాసన్ ఏడాది జీతం 26.52 కోట్లు



ముంబైమే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్(టీసీఎస్) సీఈవో కే శ్రీనివాసన్ ఈ యేడాది జీతం కింద 26.52 కోట్లు ఆర్జించారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది వార్షిక ఆదాయం 4.6 శాతం పెరిగినట్లు తెలుస్తోంది. 2025 మార్చి వార్షిక ఏడాది వరకు 26.52 కోట్లు జీతం పొందినట్లు కంపెనీ తన వార్షిక నివేదికలో పేర్కొన్నది. గత ఏడాది 25.35 కోట్లు ఆర్జించారు. గత ఏడాది నెల జీతం 1.27 కోట్లు ఉండగా, తాజాగా ఆ జీతాన్ని 1.39 కోట్లకు పెంచారు. బెనిఫిట్స్, అలవెన్స్ రూపంలో 2.12 కోట్లు శ్రీనివాసన్ ఆర్జించారు. కమీషన్ రూపంలో 23 కోట్లు వచ్చినట్లు కంపెనీ తెలిపింది. టీసీఎస్ కంపెనీ గత ఏడాది ఉద్యోగుల జీతాలను పెంచింది. 4.5 శాతం నుంచి 7 శాతానికి పెంపు జరిగింది.టాప్ పర్ఫార్మర్లకు డబుల్ డిజిట్ సంఖ్యలో జీతాన్ని పెంచేవారు. ఇతర దేశాల్లో పనిచేస్తున్న టీసీఎస్ ఉద్యోగులకు 1.5 శాతం నుంచి 6 శాతం వరకు హైక్ ఇచ్చారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తర్నికల్, కొట్ర గ్రామాల్లోమెడికల్ కిట్లు పంపిణీ



తర్నికల్ గ్రామంలో మెడికల్ కిట్లు పంపిణీ



కొట్ర గ్రామం లో మెడికల్ కిట్లు పంపిణీ

కల్వకుర్తి మే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్ :
కల్వకుర్తి పట్టణ పరిధిలోని తర్నికల్ గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్, సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్, దేవయ్య, మాజీ కో ఆప్షన్ రుక్ముద్దీన్, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు దారమోని గణేష్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శేఖర్ గౌడ్, జంపుల కృష్ణయ్య, నరసింహ, పేర కృష్ణయ్య, పరశురాములు, శ్రీకాంత్, జగదీష్, హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బంది, అంగన్వాడి టీచర్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా వెల్దండ మండల పరిధిలో ని కొట్ర గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మరియు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుల సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్, పోనుగంటి వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రాములు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు, సత్యనారాయణ, నాయకులు భూపతిరావు, దశరథం, కన్నారావు, షాంపూరి జంగయ్య, అంగన్వాడి సిబ్బంది, వరూధిని, ఊర్మిళ, ఆశా వర్కర్ మంగమ్మ, గ్రామ పెద్దలు మరియు గర్భిణీ స్త్రీలు తదితరులు పాల్గొన్నారు.

# నల్లమలలో రెండు రోజులపాటు పాత్రికేయలకు శిక్షణ తరగతులు




నాగర్ కర్నూల్ జిల్లా మే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్)
అమ్రాబాద్ మండల పరిధిలోని మున్ననూర్ గ్రామంలో నల్లమల అటవీ శాఖ వనమాలిక వద్ద రెండు మరియు శిక్షణ తరగతులకు హాజరవుతున్న ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ మీడియా కార్యదర్శి వెంకటేశ్వరరావు, మొదటిరోజు హాజరుకానున్న దిశా ఎడిటర్ మార్కండేయ ఇతర పత్రికల సంపాదకులు, శ్రీ కే శ్రీనివాస్, దిలీప్ రెడ్డి, ఆర్ రామారావు, పాల్గొనడం జరుగుతుంది. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం సహకారం, జిల్లా అటవీ శాఖ వారి సౌజన్యంతో జర్నలిస్టుల రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని తెలంగాణ మీడియా కార్యదర్శి ఎన్ వెంకటేశ్వరరావు,బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథి రాష్ట్ర ఎక్సైజ్ పర్యటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,సభాధ్యక్షులు తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, విశిష్ట అతిథిగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ హాజరవుతున్నారన్నారు. మొదటిరోజు గురువారం 29న ఉదయం 10 గంటలకు ప్రారంభ సమావేశం నిర్వహిస్తున్నారని తదుపరి శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని ఈ క్రమంలో మధ్యాహ్నం 12 గంటల నుండి మధ్యాహ్నం 1:10 గంటల వరకు తెలంగాణ జర్నలిస్టుల గతం, వర్తమానం భవిష్యత్తు- మీడియా ధోరణి అనే అంశంపై ప్రముఖ సంపాదకులు కే శ్రీనివాస్, మధ్యాహ్నం 1:30 గంటల నుండి 2 గంటల వరకు భోజన విరామం, మధ్యాహ్నం 2 గంటల నుండి 3:10 గంటల వరకు భాష- తప్పొప్పులు, దిద్దుబాటు అనే అంశంపై విశాలాంధ్ర ఎడిటర్ ఆర్ శ్రీనివాసరావు, మధ్యాహ్నం 3:10 నుండి 4: 20 గంటల వరకు సమాచార హక్కు చట్టం 2005, జర్నలిస్టులకు దోహదం అనే అంశంపై ఆర్టిఐ మాజీ కమిషనర్ సీనియర్ జర్నలిస్టు దిలీప్ రెడ్డి, సాయంత్రం 4: 20 గంటల నుండి 5:30 గంటల వరకు వార్తా కథనాలు ప్రత్యేక కథనాలు అనే అంశంపై దిశ ఎడిటర్ మార్కండేయ తరగతులు ఉంటాయన్నారు. రెండవ రోజు సెషన్ లో... రెండవ రోజు శిక్షణ తరగతుల్లో భాగంగా శుక్రవారం ఈనెల 30న ఉదయం 10 గంటల నుండి 11 :10 గంటల వరకు నైతిక నియమావళి మీడియా- చట్టాలు అనే అంశంపై తెగ తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే శ్రీనివాస్ రెడ్డి, ఉదయం 11 10 నుండి మధ్యాహ్నం 12 :10 గంటల వరకు ఫేక్ న్యూస్, సైబర్ క్రైమ్, సోషల్ మీడియా అనే అంశంపై ఎడిటర్ పరిశోధనాత్మక కథనాలు టైమ్స్ ఆఫ్ ఇండియా సుధాకర్ రెడ్డి, మధ్యాహ్నం 12:20 గంటల నుండి 1:10 గంటల వరకు గ్రామీణ వార్తలు, ఎలక్ట్రానిక్ మీడియా అనే అంశంపై సీనియర్ జర్నలిస్ట్ చీఫ్ ఎడిటర్ 99 టీవీ తోట భావనారాయణ, మధ్యాహ్నం 1:30 గంటల నుండి 2 గంటల వరకు భోజన విరామం, మధ్యాహ్నం 2 గంటల నుండి 3: 10 గంటల వరకు నేర వార్తలు, చేయాల్సినవి, చేయకూడనివి అనే అంశంపై ఎడిటర్ పరిశోధనాత్మక కథనాలు టైమ్స్ అఫ్ ఇండియా ఉడుముల సుధాకర్ రెడ్డి, మధ్యాహ్నం 3:10 గంటల నుండి 4: 20 గంటల వరకు జిల్లా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు జిల్లా కలెక్టర్, ఎస్పీ, డిఆర్డీఓ అధికారులతో ముఖాముఖి కార్యక్రమం సాయంత్రం నాలుగు 30 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

# భారత్ దాడితో పాక్ ఎయిర్‌బేస్ భూగర్భ కేంద్రం వద్ద భారీ గుంత..

## -ఉపగ్రహ చిత్రాలు


ముంబైమే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):
హల్గాం ఉగ్రదాడికి భారత్ గట్టిగా బదులు తీర్చుకున్న విషయం తెలిసిందే. 'ఆపరేషన్ సిందూర్' చేపట్టి పాక్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా విరుచుకుపడింది. భారత్ చేపట్టిన ఈ దాడులతో ఉక్కిరిబిక్కిరైన పాక్.. ప్రతిదాడులకు యత్నించింది. సైనిక స్థావరాలు, పౌర నివాసాలే లక్ష్యంగా చేసుకుంది. అయితే, పాక్ యత్నాలను మన త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయి. సరిహద్దులు దాటకుండానే పాకిస్థాన్ వైమానిక స్థావరాలు, రాడార్ కేంద్రాలపై బ్రహ్మోస్ క్షిపణులు, డ్రోన్లతో దాడిచేసి ధ్వంసం చేసింది.భారత్ చేసిన ఈ దాడిలో మురీద్ ఎయిర్ బేస్ కు తీవ్ర నష్టం వాటిల్లినట్టు తాజాగా వెల్లడైంది. ఆ వైమానిక స్థావరంపై భారత్ జరిపిన దాడుల తీవ్రతను హై-రిజల్యూషన్ శాటిలైట్ ఫోటోలు స్పష్టం చేస్తున్నాయి.




పాక్ వాయుసేన భూగర్భ కేంద్రానికి కేవలం 30 మీటర్ల దూరంలో మూడు మీటర్ల వెడల్పుతో భారీ గుంత ఏర్పడినట్లు ఫోటోల్లో కనిపిస్తోంది. అంతేగాక, డ్రోన్ హ్యాంగర్ల పక్కన ఉన్న భవనం పైభాగంలోనూ నష్టం సంభవించింది. దాడికి ముందు ఏప్రిల్ 16 న శాటిలైట్ తీసిన ఫోటోల్లో మురీద్ ఎయిర్ బేస్‌లోని ఓ భవనం సాధారణంగా కనిపిస్తుండగా.. మే 10 దాడి తర్వాత ఆ భవనం పూర్తిగా దెబ్బతిన్నది. భవనం పైభాగం నుజ్జునుజ్జు కావడం, గోడలకు పగుళ్లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ఎయిర్ బేస్ నియంత్రణ రేఖకు 150 కిలోమీటర్ల దూరంలో చక్వాల్ జిల్లాలో ఉంది. ఈ ఎయిర్ బేస్ పాక్ ఆర్మీకి చాలా కీలకం. మరోవైపు నూర్ ఖాన్ వైమానిక స్థావరం కూడా తీవ్రంగా దెబ్బతిన్నట్లు ఉపగ్రహ చిత్రాల ద్వారా స్పష్టంగా తెలుస్తోంది. ఈ వైమానిక స్థావరం.. రావల్పిండి, ఇస్లామాబాద్ మధ్య వ్యూహాత్మకంగా ఉంది. ఏప్రిల్ 25న దాడికి ముందు అక్కడ సౌకర్యాలు చెక్కుచెదరకుండా ఉన్నాయి. అయితే, ఆపరేషన్ సిందూర్ తర్వాత మే 10న తీసిన ఫోటోల్లో రెండు కమాండ్ అండ్ కంట్రోల్ ట్రైలర్ ట్రక్కులు ధ్వంసమైనట్టు చూపుతున్నాయి. మే 17 నాటి శాటిలైట్ ఫోటోల్లో పాక్ క్లీన్-అప్ ఆపరేషన్ మొదలుపెట్టినట్లు కనిపించింది. ఇక, 7,000 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న పాక్ సైనిక వసతి పూర్తిగా ధ్వంసమైందని, దీని మరమ్మతులు అసాధ్యమని ఇంటెల్ ల్యాబ్‌లోని జియో-ఇంటెలిజెన్స్ పరిశోధకుడు డేమియన్ సైమన్ తెలిపారు.

# మోటరోలా నుంచి కొత్త ఫోల్డబుల్ ఫోన్.. ధర ఎంతంటే..!

**ముంబైమే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ప్రముఖ మొబైల్ ఫోన్ల తయారీ సంస్థ అయిన మోటోరొలా మరో కొత్త ఫోల్డబుల్ ఫోన్‌ను దేశీయ మార్కెట్లోకి తీసుకొచ్చింది. 'మోటరోలా రేజర్ 60 ' పేరిట ఈ ఫోన్‌ను లాంచ్ చేసింది. ఈ ఫోన్‌ను రూ.50 వేలలోపు బడ్జెట్‌లో తీసుకొచ్చింది. ఈ ఫోన్ ప్రత్యేకతల గురించి ఇప్పుడు తెలుసుకుందాం.దీనిలో 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం pOLED ఎల్‌టీపీఓ డిస్‌ప్లేతో ఉంటుంది. 120 Hz రిఫ్రెష్ రేటు, 3,000 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. ఔటర్ డిస్‌ప్లే 3.63 అంగుళాల pOLED డిస్‌ప్లే ఇచ్చారు. 90 Hz రిఫ్రెష్ రేటు, 1700 నిట్స్ పీక్ బ్రైట్‌నెస్ కలిగి ఉంటుంది. కార్నింగ్ గొరిల్లా గ్లాస్ సిరామిక్



ప్రొటెక్షన్‌తో తీసుకొచ్చారు. మీడియాటెక్ డైమెన్సిటీ 7400 X ప్రాసెసర్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 15 ఆధారిత హల్లో యూఐతో పనిచేస్తుంది. కెమెరా ఫీచర్ల విషయానికొస్తే.. ఇందులో 50 ఎంపీ మెయిన్ కెమెరా, 13 ఎంపీ అల్ట్రా వైడ్ షూటర్‌తో లభిస్తోంది. సెల్ఫీ కోసం ముందువైపు 32 ఎంపీ కెమెరా ఇచ్చారు. IP 48 రేటింగ్, ఏఐ ఇమేజింగ్ టూల్స్‌తో దీన్ని తీసుకొచ్చారు. 4,700 mAh బ్యాటరీతో తీసుకొచ్చిన మొబైల్ 30 W టర్బో ఛార్జింగ్‌కు సపోర్ట్ చేస్తుంది. బ్లూటూత్ 5.4, యూఎస్‌బీ టైప్-సీ పోర్ట్ వంటి కనెక్టివిటీ ఫీచర్లు ఉన్నాయి. కేవలం ఒక్క వేరియంట్‌లో మాత్రమే ఈ ఫోల్డబుల్ ఫోన్ లభించనుంది. 8జీబీ o256జీబీ ర్యామ్, రోమ్‌తో ఈ ఫోన్ వస్తోంది. ఈ వేరియంట్ ధర రూ.49,999గా కంపెనీ నిర్ణయించింది. జూన్ 4 నుంచి విక్రయాలు ప్రారంభమవుతాయి. కంపెనీ అధికారిక వెబ్‌సైట్, ఫ్లిప్‌కార్ట్‌తోపాటు ఇతర రిటైల్ దుకాణాల్లో కూడా ఈ ఫోన్‌ను కొనుగోలు చేయొచ్చు.

## బిజినెస్

# ఎల్ఐసీ లాభం 19,013 కోట్లు

### క్యూ4లో 38 శాతం పెరిగిన ప్రాఫిట్




**ముంబైమే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఎల్ఐసీ) అంచనాలకుమించి రాణించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం చివరి త్రైమాసికానికిగాను సంస్థ రూ.19,013 కోట్ల నికర లాభాన్ని గడించింది. 2023-24 ఆర్థిక సంవత్సరం ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.13,763 కోట్లతో పోలిస్తే 38 శాతం వృద్ధిని కనబరిచినట్టు పేర్కొంది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.2,50,923 కోట్ల నుంచి రూ.2,41,625 కోట్లకు తగ్గింది. దీంట్లో తొలి-ఏడాది ప్రీమియం వసూళ్లు రూ.13,810 కోట్ల నుంచి రూ.11,069 కోట్లకు తగ్గినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది.అలాగే రెన్యూవబుల్ ప్రీమియం వసూళ్లు రూ.77,368 కోట్ల నుంచి రూ.79,138 కోట్లకు పెరిగాయి. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరం మొత్తానికి రూ.8,84,148 కోట్ల ఆదాయంపై రూ.48,151 కోట్ల నికర లాభాన్ని గడించింది. ఆర్థిక ఫలితాల విడుదల సందర్భంగా మంగళవారం సమావేశమైన కంపెనీ బోర్డు..ప్రతి షేరుకు రూ.12 తుది డివిడెండ్‌ను అందిస్తున్నట్టు ప్రకటించింది. అలాగే పాలసీహోల్డర్లకు రూ.56,190 కోట్ల బోనస్ చెల్లింపులు జరపనున్నట్టు పేర్కొంది. ఈ సందర్భంగా ఎల్ఐసీ ఎండీ, సీఈవో సిద్దార్థ మొహంతీ మాట్లాడుతూ.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సవాళ్లు ఉన్నప్పటికీ వృద్ధిని నమోదు చేసుకున్నట్టు, తొలి ఆరు నెలల్లో ఆశాజనక పనితీరు కనబరిచినట్టు చెప్పారు. పలు ఉత్పత్తులను మళ్లీ విడుదల చేయడం కలిసొచ్చిందన్నారు. హెల్త్‌కేర్ రంగంలోకి అడుగపెట్టడంలో భాగంగా వాటా కొనుగోలుపై ఆయన స్పందిస్తూ..ప్రస్తుతం ఇది చర్చల దశలో ఉన్నదని, వచ్చే రెండు నుంచి మూడు నెలల్లో బోర్డు నిర్ణయం తీసుకుంటుందన్నారు.

# గుడ్ న్యూస్..వరుసగా రెండోరోజు తగ్గిన బంగారం ధరలు..

**ముంబైమే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దేశంలో పెళ్లిళ్ల సీజన్ వేళ పసిడి ప్రియులకు గుడ్ న్యూస్ వచ్చేసింది. బంగారం ధరలు వరుసగా రెండో రోజు తగ్గుముఖం పట్టాయి. నిన్న పెరిగిన వెండి ధరలు కూడా ఈరోజు తగ్గాయి. (మే 28న) మీరు బంగారం లేదా వెండి కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు వెళితే మాత్రం ముందుగా తాజా ధరలను తెలుసుకుని వెళ్లండి. ఈ క్రమంలో గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం (మే 28న) ఉదయం 6.40 గంటల నాటికి హైదరాబాద్, విజయవాడలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ రేటు రూ.160 తగ్గిపోయి రూ.97,470కి చేరుకుంది. 10 గ్రాముల 22 క్యారెట్ బంగారం ధర రూ.160 పడిపోయి రూ. 89,340కి చేరింది. ఇదే సమయంలో ఢిల్లీలో 10 గ్రాముల 24 క్యారెట్ గోల్డ్ ధర రూ.160 తగ్గి రూ.97,620కి చేరగా, 22 క్యారెట్ గోల్డ్ ధర 10 గ్రాములకు రూ.89,490గా ఉంది. వెండి ధరల్లో మార్పు ఇక



వెండి ధరల విషయానికి వస్తే ఇవి కూడా స్వల్పంగా తగ్గాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఢిల్లీలో కేజీ వెండి ధర 200 రూపాయలు తగ్గిపోయి రూ.99,900కు చేరుకుంది. ముంబై, బెంగళూరు, పూణే, లక్నో, పాట్నా, సూరత్, అయోధ్య ప్రాంతాల్లో కూడా ఇదే ధరలు ఉన్నాయి. మరోవైపు హైదరాబాద్, తిరుపతి, వరంగల్, విజయవాడలో కూడా కేజీ వెండి రేటు 200 రూపాయలు పడిపోయి రూ.110,900కి చేరింది. కానీ చెన్నై, మధురై, పాండిచ్చేరి, త్రివేంద్రం ప్రాంతాల్లో మాత్రం వెండి ధరలు రూ.100 పెరిగి రూ.111,200 స్థాయికి చేరుకున్నాయి.బంగారం స్వచ్ఛమైనదా కాదా అని ఎలా తెలుసుకుంటారు బంగారం స్వచ్ఛతను తెలుసుకోవడానికి భారతదేశంలో ISO (ఇండియన్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్) హాల్‌మార్క్ గుర్తులను ఉపయోగిస్తారు. దీని ప్రకారం 24 క్యారెట్ బంగారం 99.9% స్వచ్ఛమైనది. 22 క్యారెట్ బంగారంలో 91% బంగారం, మిగిలిన 9% రాగి, వెండి, జింక్ వంటి లోహాలు కలుస్తాయి.

బంగారంపై హాల్‌మార్క్ గుర్తులు దాని స్వచ్ఛతను తెలియజేస్తాయి.

-24 క్యారెట్: 999
-23 క్యారెట్: 958
-22 క్యారెట్: 916
-21 క్యారెట్: 875
-18 క్యారెట్: 750

# పంత్ పల్టీ సెలబ్రేషన్స్ వెనుక ఇంత అర్థం ఉందా?

### అదేంటో తెలిస్తే ఎవరైనా వావ్ అనాల్సిందే..

**ముంబైమే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఐపీఎల్ 2025లో లీగ్ దశ ముగిసింది. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్, ఆర్సీబీ మధ్య జరిగిన చివరి లీగ్ మ్యాచ్‌లో ఆర్సీబీ ఘన విజయం సాధించింది. అయితే ఈ మ్యాచ్ చూసి రిషభ్ పంత్ ఫ్యాన్స్ పండగ చేసుకోని ఉంటారు. అదేంటి ఎల్ఎస్‌జీ ఓడిపోయిందిగా వాళ్లేందుకు హ్యాపీగా ఉంటారని అనుకోవచ్చు. అయితే.. ఈ ఓటమితో ఎల్ఎస్‌జీకి వచ్చేదేమీ లేదు పోయేదేమీ లేదు. ఇది వాళ్లకు ఒక నామమాత్రపు మ్యాచే. వాళ్లు ఈ మ్యాచ్ కంటే ముందే ప్లే ఆఫ్స్‌కు దూరం అయ్యారు. సో.. ఆర్సీబీతో మ్యాచ్ వాళ్లకు అంత ఇంపార్టెంట్ కాదు. కానీ, ఈ మ్యాచ్‌లో రిషభ్ పంత్ తన విశ్వరూపం చూపించాడు. ఈ సీజన్‌లో కేవలం ఒకే ఒక హాఫ్ సెంచరీ చేసి.. మిగతా అన్ని మ్యాచ్‌ల్లో విఫలం అయ్యాడు పంత్. దీంతో అతనిపై తీవ్ర విమర్శలు వచ్చాయి. 27 కోట్ల భారీ ధర పలికిన పంత్ ఆ రేంజ్‌లో ఆడట్లేదని అంతా తిట్టిపోశారు.కానీ, ఎట్టకేలకు పంత్ అంటే ఏంటో ఓ సారి అలా చూపించి వెళ్లాడు. ఏకంగా సెంచరీతో కదం తొక్కాడు. 61 బంతుల్లో 11 ఫోర్లు, 8 సిక్సులతో 118 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. పంత్ ఆడిన ఇన్నింగ్స్ చూసి.. కేవలం పంత్ అభిమానులే కాదు టీమిండియా ఫ్యాన్స్ కూడా ఫుల్ హ్యాపీ.



ఎందుకంటే.. ఐపీఎల్ తర్వాత పంత్ ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనున్నాడు. ఐదు టెస్టుల సిరీస్ కంటే ముందు పంత్ ఫామ్‌లోకి రావడంతో అంత హ్యాపీ. అయితే సెంచరీ చేసిన తర్వాత పంత్ చేసుకున్న పల్టీ సెలబ్రేషన్స్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది క్రికెట్ టౌన్‌గా మారింది. గతంలో ఎప్పుడూ కూడా పంత్ ఇలాంటి సెలబ్రేషన్ చేసుకోలేదు. కానీ, ఈ సారి చాలా స్పెషల్‌గా కనిపించాడు. సెంచరీ పూర్తి చేసి.. హెల్మెట్, గ్లౌజులు తీసేసి.. పల్టీ కొట్టి తన సంతోషం వ్యక్తం చేసుకున్నాడు. ఈ సెంచరీతో పెద్ద బండను నెత్తిపై నుంచి దించేసినట్లు ఉండి ఉంటుంది పంత్‌కు.

అయితే.. ఈ స్పెషల్ సెలబ్రేషన్‌కు అంతకంటే స్పెషల్ అర్థం ఉన్నట్లు తెలుస్తుంది. అదేంటంటే.. కొన్నేళ్ల క్రితం పంత్ ఒక పెద్ద రోడ్డు ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన విషయం తెలిసిందే, అప్పటి నుంచి పంత్ గతంలో ఆడినట్లు ఆడటం లేదు, తాజాగా ఈ సీజన్లో ఎన్నో అంచనాల మధ్య ఎల్ఎస్‌జీ కెప్టెన్సీ పగ్గాలు అందుకొని విఫలం అయ్యాడు. ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధర పలిక ఆటగాడు.. ఇలాగేనా ఆడేది అంటూ విమర్శలు మూటగట్టుకున్నాడు. ఈ విమర్శలకు పంత్ నోటితో కాకుండా తన బ్యాట్‌తోనే సమాధానం ఇచ్చాడు. అందుకే పల్టీ కొట్టి.. కొన్ని సార్లు జీవితం, అంచనాలు తలకిందులైనా కూడా.. నేను లేచి మళ్లీ అంతే స్ట్రాంగ్‌గా నిల్చుంటాను అని పంత్ తన పల్టీ సెలబ్రేషన్స్‌తో చెప్పకనే చెప్పాడని క్రికెట్ ఫ్యాన్స్ అంటున్నారు. ఆటలో ఎత్తు పల్లాలు కామన్.. ఇదే పంత్ సింబాలిక్‌గా చెప్పాడంతే. మ్యాచ్ తర్వాత పంత్ ఎక్స్‌లో ట్వీట్ చేస్తూ.. "ఆటుపోట్లతో కూడిన సీజన్. ఎంతో నేర్చుకొని ఇంటికి వెళ్తున్నాం. ఎల్ఎస్‌జీ ఫ్యామిలీ అందించిన సపోర్ట్, ప్రేమకు ధన్యవాదాలు. త్వరలో కలుద్దాం." అంటూ పేర్కొన్నాడు.

# కిస్సులిచ్చుకున్న కోహ్లీ, అనుష్కా.. వీడియో వైరల్

**ముంబైమే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆర్సీబీ మంగళవారం ఓ అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఐపీఎల్ (IPL 2025) ఆఖరి లీగ్‌లో లక్నోపై భారీ టార్గెట్‌ను ఛేజ్ చేసింది. ఇక ఆ అపురూప క్షణాలను ఆర్సీబీ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ ఫుల్ ఎంజాయ్ చేశాడు. జితేశ్ విక్టరీ షాట్ కొట్టగానే.. డగౌట్‌లో ఉన్న కోహ్లీ కసి తీరా చిందేశాడు. ఆ తర్వాత ప్లేయర్లను కలుకున్న అతను ఆ సందర్భాన్ని కూడా తెగ ఎంజాయ్ చేశాడు.ల్లింగ్ మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో ఆర్సీబీ విజయం సాధించింది. అయితే మ్యాచ్ ముగిశాక.. గ్రౌండ్‌లో ఉన్న కోహ్లీ, ప్రేక్షకుల గ్యాలరీలో ఉన్న అనుష్కా .. ఒకరికి ఒకరు గాలిలో కిస్సులు ఇచ్చారు. అనుష్కా వైపు చూస్తూ చేయితో కిస్ ఇచ్చాడు కోహ్లీ. ఇక స్టాండ్స్‌లో ఉన్న అనుష్కా కూడా ఆ సంతోషాన్ని ఆపుకోలేక గాలిలో రిటర్న్ కిస్ ఇచ్చింది. ఆ వీడియో ఇప్పుడు యమ వైరల్ అవుతున్నది.



## స్పోర్ట్స్

# లక్నోపై విజయంతో ఫుల్ జోష్‌లో ఉన్న ఆర్సీబీ

### ఫ్యాన్స్‌కు అదిరిపోయే గుడ్‌న్యూస్ చెప్పిన DK




**ముంబైమే 28 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మెరుగైన ప్రదర్శన కొనసాగిస్తోంది. మంగళవారం లక్నో సూపర్ జెయింట్స్ పై జరిగిన మ్యాచ్ లో ఆర్సీబీ ఘన విజయం సాధించి తొలి క్వాలిఫయర్ కు అర్హత సాధించింది.మే 29న జరిగే మొదటి క్వాలిఫయర్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, పంజాబ్ కింగ్స్ తలపడతాయి. ఈ మ్యాచ్ కంటే ముందు ఆర్సీబీకి ఆ జట్టు మెంటర్ దినేష్ కార్తీక్ గుడ్ న్యూస్ చెప్పాడు. స్టార్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ క్వాలిఫైయర్ ఆడతాడంటూ అదిరిపోయే న్యూస్ చెప్పాడు.ఎల్ఎస్‌జీతో జరిగిన మ్యాచ్ తర్వాత డీకే మాట్లాడుతూ, జోష్ హేజిల్‌వుడ్ పూర్తిగా ఫిట్‌గా ఉన్నాడని, తదుపరి మ్యాచ్‌లో మైదానంలోకి దిగడానికి సిద్ధంగా ఉన్నాడని చెప్పాడు. దీని ప్రకారం, పంజాబ్ కింగ్స్‌తో జరిగే మ్యాచ్‌లో హేజిల్‌వుడ్ RCB కి తిరిగి వస్తాడని ప్రకటించారు.ఇంతలో, జోష్ హేజిల్‌వుడ్ అందుబాటులో లేకపోవడంతో RCB బౌలింగ్ ప్రదర్శన పేలవంగా ఉంది. ముఖ్యంగా గత రెండు మ్యాచ్‌ల్లో ఆర్సీబీ పేసర్లు ఆశించిన స్థాయిలో రాణించలేదు. హేజిల్‌వుడ్ ఇప్పుడు ప్లేఆఫ్‌లోకి ప్రవేశించడంRCB కి ప్లస్ పాయింట్.ఎందుకంటే ఈ ఏడాది ఐపీఎల్‌లో ఆర్‌సిబి తరఫున అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ జోష్ హేజిల్‌వుడ్. గత 10 మ్యాచ్‌ల్లో హాజిల్‌వుడ్ 36.5 ఓవర్లు బౌలింగ్ చేసి మొత్తం 18 వికెట్లు పడగొట్టాడు. అతను మొత్తం 103 డాట్ బాల్స్ బౌలింగ్ చేయడం ద్వారా కూడా మెరిశాడు. అందువల్ల, జోష్ హేజిల్‌వుడ్ రాక RCB బౌలింగ్ లైనప్‌ను మరింత బలోపేతం చేస్తుందనడంలో సందేహం లేదు.